విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 16 నవంబర్ 2023 8పేజీలు





కృష్ణా జలాలపై నోటిఫికేషన్ రద్దు చేయాలి

రాష్ట్రంలో కరువు సహాయక చర్యలు తక్షణం చేపట్టాలి

నవంబర్ 20,21న విజయవాడలో 30 గంటల నిరసన దిక్షను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

సిపిఐ కార్యాలయంలో గోడపత్రాల విడుదల

విశాలాంధ్ర -తిరుపతి : కృష్ణ జలాల పునః పంపిణీ పై రెండు తెలుగు రాష్ట్రాలకు ఏ పరిమితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలని, రాష్ట్రంలో కరువు పీడిత మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని నవంబర్ 20,21న విజయవాడలో జరుగు 30 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలని బుధవారం ఉదయం 10 గంటలకి స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన గోడపత్రాల విడుదలలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి అంధ్రప్రదేశ్ లోని ప్రాజెక్టుల వారీగా 811 టీఎంసిలు కేటాయించగా విభజన అనం తరం ఆంధ్రప్రదేశ్ కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు వాడుకుంటు న్నాయన్నారు. మిగులు జలాలను వాడుకునే వెసులు బాటును బ్రిజేష్ కుమార్ కాల రాయడంపై సుప్రీంకోర్టులో వ్యాజ్యము నడుస్తోం దన్నారు. కోర్టులో కేసు పెండింగ్లో ఉండగా, బ్రిజేష్ కుమార్ తీర్పు అమల్లోకి రాకుండానే కేంద్రంలో బిజెపి ఓట్ల కోసం రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను జఠలం చేసి లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. అందు కోసం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అనుమతి లేని కేటాయింపులు లేని ఎగువభద్ర ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించిందన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్నందువల్ల ఎన్నికల్లో లబ్ధి పొం దాలన్న సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం కృష్ణ నీటి వివాదాలపై మూడు రాష్ట్రాల మధ్య సమస్య పరిష్కారం కాకముందే రెండు రాష్ట్రాల మధ్య ఉన్న పంపిణీ చేసేందుకు తిరిగి బ్రిజేష్ కుమార్ ట్రిబనల్‌కు కట్టబెట్టడం వెనుక ఆంధ్ర రాష్ట్రానికి అందులో రాయల సీమకు తీవ్ర అన్యాయం చేసే కుట్రలు దాగి ఉన్నాయన్నారు. కేంద్ర ంలో బిజెపి విభజన చట్టంలో పొందుపరిచిన హామీలకు తిలోద కాలు ఇచ్చి వ్యతిరేక చర్యలకు పాల్పడు తోందన్నారు. ఫెడరల్ స్ఫూ ర్తికి విరుద్ధంగా ఆయా రాష్ట్రాల తో సంప్రదింపులు చేయకుండానే అడ్డగోలుగా నిర్ణయాలు చేయడానికి తక్షణ ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్న జగన్మోహన్ రెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించలేని స్థితిలో ఉన్నారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని వారు ఆరోపించారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదు కాక 448 మండలాల్లో కరువు విలయతాండవం చేస్తుం దన్నారు. సాధారణ సాగు విస్తీర్ణానికి నోచుకోక, అరాకొరగా వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. భూగర్భ జలాలు గణనీ యంగా పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సీమలు పట్టణాలకు వలస పోతున్నాయన్నారు. పశువులకు మేతలేక

2

24 లోపు జగనన్న విద్యాదీవెన లబ్ధికి ఉమ్మడి ఖాతా తెరవాలి

---- జిల్లా కలెక్టర్ ----

విశాలాంధ్ర -చిత్తూరు: జగనన్న విద్యా దీవెన నాలుగో విడత పథకం లబ్ధి కోసం సంబంధిత విద్యార్థి, తల్లి పేరుతో ఉమ్మడి ఖాతా తప్పనిసరిగా తెరవాలని ఈనెల 24వ తేదీ లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఈ విషయంలో విద్యార్థులకు బ్యాంకుల్లో సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ బ్యాంకర్లను ఆదేశించారుబుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావే శపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లతో నాలుగో విడ త జగనన్న విద్యా దీవెన లబ్ధి పొందేందుకు అవసరమైన ఖాతాలు తెరిచే విషయంలో బ్యాంకర్లు తీసుకోవలసిన చర్యలపై తగు ఆదేశాలు ఇచ్చారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూజిల్లాలో అయా విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు జగనన్న విద్యా దీవెన నాలుగో విడత లబ్ధి పొందేందుకు సంబంధింత విద్యార్థి, తల్లి పేరుతో ఉమ్మడి ఖాతా తప్పనిసరిగా తెరిచే ప్రక్రియను ఈ నెల 24వ తేదీ లోపు పూర్తి చేయాలని, ఇందుకు బ్యాంకర్లు వారి బ్యాంకులకు వచ్చే విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందివ్వాలన్నారు. విద్యార్థి, తల్లి పేరుతో ఉమ్మడి బ్యాంకు ఖాతా ఉంటేనే జగనన్న విద్యా దీవెన నాలుగో విడత లబ్ధి చేకూరుతుందన్నారు.ఎస్సీ విద్యార్థులకు 2022- 23 విద్యా సంవత్సరంలో డిగ్రీ, డిప్లొమా, బిటెక్, ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు ఉమ్మడి ఖాతా అవసరం లేదన్నారు. బీసీ, ఈ బీసీ, మైనారిటీ,కాపు, ఎస్టిలు ఉమ్మడి ఖాతా తెరవాలని తెలిపారు .ఉమ్మడి ఖాతా తెరిచేందుకు బ్యాంకులకు వచ్చిన విద్యార్థులకు బ్యాంకులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన పూర్తిసహాయ సహకారాలు అందివ్వాలన్నారు.ఈ సమావేశంలో

2

సజావుగా ఎన్నికలు నిర్వహణకు సహకరించండి: కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపట్టిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్, మాక్ పోల్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ కే.వెంకట రమణారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఎస్ఆర్ 2024 పైన, రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపడుతున్న చర్యలపై సమావేశం నిర్వహించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల 16 నుండి చేపట్టిన ఈవీఎం ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని సజావుగా పూర్తి చేయుటలో సహకరించారని అన్నారు. తిరుపతి జిల్లాకు బెల్ కంపెనీ నుండి 6,780 బ్యాలెట్ యూనిట్లు, 5,335 కంట్రోల్ యూనిట్లు, 6450 వివి ప్యాట్లు వెరసి మొత్తం 18,565 అందాయని తెలిపారు. వీటికి యాక్సెప్టెన్స్ టెస్టు ప్రాసెస్ ఎ టి పి ప్రక్రియ రేణిగుంట సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు గల ఈవిఎం గొడౌన్లో బ్యాలెట్ యూనిట్లు 6780, కంట్రోల్ యూనిట్లు 4270, వివి పాట్ లు 6450 ల అనుసంధానం ద్వారా స్కానింగ్ చేపట్టామని అందులో 6738 బి.యు లు, 4263 సి.యు లు, 6450 వివి ప్యాట్ లు కలిపి మొత్తం 17451 ఏటీపీ పరీక్షలో పాస్ అయ్యాయని, 42 బియు లు 7సి.యు లు వెరసి మొత్తం 49 డిఫెక్టివ్ గా గుర్తించడం జరిగిందనీ, వాటిని గోడౌన్ లో సీల్ వేసి విడిగా భద్రపరిచామని అన్నారు. గత నెల 16 నుండి ఈవిఎం లకు

2

ప్రభుత్వ పథకాలపై కేంద్ర బృందం పరిశీలన

విశాలాంధ్ర-తొట్టంబేడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి బుధవారం కేంద్ర అధికారుల బృందం పరిశీలించింది. శ్రీకాళహస్తిలోని విస్తరణ శిక్షణా కేంద్రానికి ఢిల్లీ నుంచి 35మంది అసిస్టెంటు సెక్షను ఆఫీసర్లు వచ్చారు.

2

సైబర్ క్రైమ్ పోలీసుల పనితీరు భేష్

---- జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ----

విశాలాంధ్ర -తిరుపతి క్రైమ్ : తిరుపతి జిల్లా లో పలు విధాలుగా ప్రజలు సైబర్ క్రైమ్ బారిన పడి మోసపోతున్నారు పోలీస్ శాఖ కూడా పలు రకాల అవగాహణ కార్యక్రమాలు చేపట్టినా అదో రకమైన మోసలకు ప్రజలు గురౌతున్నారు ఈ విషయములో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి లేదంటే మోసపోవడం సాధారణంగా జరుగుతూంటుంది దీనికి అడ్డు కట్ట వేయాలంటే జాగర్త పడటం తప్ప మరో మార్గం లేదు కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పోలిస్ శాఖ విజ్ఞప్తి చేస్తుంది.. ఇదే క్రమంలో సైబర్ బాధితులు క్రైమ్ ఆఫీస్ కి వచ్చిన తరువాత జరిగిన విషయం తెలుసుకొని వారికి మొత్తం గా నగదును ఇప్పించడం జరుగుతూ ఉంది అలాగే గత నేలలో రూ.10, 28,229/- ల రూపాయల నగదు ను వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ అయ్యే విధంగా జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర రెడ్డి పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ పోలీసు సిబ్బందిని అప్రమత్తం ఉంటు తగు చర్యలు తీసుకొని సకాలంలో బాధితులకు న్యాయం చేస్తూ అండగా నిలవడం జరుగుతూ ఉంది. ఇటీవల కాలంలో జిల్లా వ్యాప్తంగా జరిగిన పలు సైబర్ నేరాలను జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు ఛేదించారు, వాటి వివరాలు:-చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండు ఒక ఐటీ ఉద్యోగి అయిన మహిళకు , వాట్సాప్ నందు ఒక ఫేక్ లింక్ ను సెండ్ చేసి మీరు కేవైసీ అప్డేట్ చేసుకోవాలి అని చెప్పగా, ఆమె ఆ లింకుని

2

గరుడ వాహనంపై శ్రీ పద్మావతి అమ్మవారు

విశాలాంధ్ర - తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన బుధవారం రాత్రి అమ్మవారు శ్రీవారి బంగారు పాదాలు ధరించి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా, మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ ఆలయ నాలుగు మాడ వీధుల్లో రాత్రి 7 గంటలకు అమ్మవారి గరుడ వాహన సేవ ప్రారంభమైంది.

2లో

నోటిఫికేషన్ రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) కబేలాలకు తరలిపోతున్నాయన్నారు. త్రాగునీటి ఎద్దడి ఆరంభమైందన్నారు. రాష్ట్రంలో ఎలినినో ప్రభావం వల్ల పూర్తిగా కరువు ఛాయలు అలుముకున్నాయన్నారు. కేవలం 103 కరువు ప్రభావం ఉన్నదని ప్రభుత్వము ప్రకటించడాన్ని ఆయన తప్పు పట్టారు.గతంలో వైసీపీ శ్రేణులు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటే వర్షాలు రావని, పూర్తిగా కరువు దాపురుస్తుందని చేసిన ఆరోపణలను కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పరిపాలనలో కరువు ప్రభావం లేదని చెప్పడానికి కరువు మండలాలను ప్రకటించకుండా ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఒక్క మండలం కూడా ప్రకటించకుండా మూర?ంగా వ్యవహరిస్తున్నారన్నరు. ఇప్పటికైనా ప్రభుత్వం కరువు పీడిత మండలాలను అదనంగా చేర్చి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం, పంట సాగు వేయని రైతులకు పెట్టుబడి సహాయం అందించాలన్నారు. ప్రత్యామ్నాయ స్వల్పకాలక పంటలకు విత్తనాలు ఎరువులు పురుగుమందులు, పశువుల దాన, పశుగ్రాస విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ యంత్రాలు సూక్ష్మనీటి సేద్యపు పరికరాలపై ఇచ్చే రాయితీని పెంచి ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు, పంట కాలువల నిర్మాణానికి, త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు.నిధులు నికరజరాల సాధనకై జరుగుతున్న 30 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు ఎన్ శివ, ఎండి రవి, కేవైరాజా, రామకృష్ణ, గోవిందస్వామి, ఏపీ బాల ,పూర్ణ ,శ్రీనివాస్ ,ప్రమీల ,అల్లా బాషా, వెంకటేష్, సురేష్ ,బాబు, మేన తదితరులు పాల్గొన్నారు.

24 లోపు జగనన్న విద్యాదీవెన లబ్ధికి ఉమ్మడి ఖాతా తెరవాలి

(మొదటి పేజీ తరువాయి) సోషల్ వెల్ఫేర్,బీసీ వెల్ఫేర్ అధికారులు రాజ్యలక్ష్మి, రబ్బానీ భాష, ఎల్ డి ఎం హరీష్, వివిధ బ్యాంకుల అధికారులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

[illegible]

(మొదటి పేజీ తరువాయి) భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు.వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, బోర్డు సభ్యులు సుబ్బరాజు, యానాదయ్య , జేఈవో వీరబ్రహ్మం దంపతులు, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, విజివో బాలి రెడ్డి, ఇతర ఆధిరులు పాల్గొన్నారు.

సజావుగా ఎన్నికలు నిర్వహణకు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)విడి విడిగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలకు అవసరమైన ఈవీఎం లకు ఎఫ్ ఎల్ సి నిర్వహించగా 6598 బియులు 5289 సి.యు లు 6431 వివిప్యాట్లకు అనుసంధానంతో యూనిట్ ల పనితీరు, లోడ్ టెస్ట్ పరీక్షించగా పాస్ అయ్యాయని, మొత్తంగా 182 బి.యులు 46 సి.యు లు 19 వివిప్యాట్లు వెరసి మొత్తం 247 సక్రమంగా పనిచేయడం లేదని గుర్తించి వాటిని ప్రత్యేకంగా భద్రపరిచామని తెలిపారు. ఈవిఎం ల భద్రత కొరకు నిరంతర పోలీస్ బందోబస్తు, సిసిటివి పర్యవేక్షణ, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పకడ్బందీగా చేపట్టామని తెలిపారు. క్లైమ్స్ అండ్ అబ్జెక్షన్ వివరాలను ముసాయిదా జాబితా ప్రచురింపబడిన 28అక్టోబర్2023 నాటినుండి నేటి వరకు పరిశీలిస్తే జిల్లాలోని ఏడు డివిజన్లకు గాను ముసాయిదా పబ్లికేషన్ నాటికి మరియు గతంలో పెండింగ్ ఉన్న క్లైములు కలిపి సుమారు 90 వేలు ఉన్నాయని క్లెయిమ్లు అంగీకారం మరియు తిరస్కరించడం ప్రక్రియ క్షేత్రస్థాయి పరిశీలన మేరకు నిరంతరం కొనసాగే ప్రక్రియ అని వివరించారు. ఫారం 6,7,8 వివరాలు కమిటీకి తెలిపారు. అనామలి వివరాలు పరిశీలిస్తే 5753 గృహాలకు గాను 82040 ఓటర్లు, ఒకే గృహంలో పదిమంది అంతకన్నా ఎక్కువ ఓటర్లు కలిగిన వాటిగా గుర్తించడం జరిగిందని, వాటిలో క్షేత్ర పరిశీలన ద్వారా చర్యలు చేపట్టడం జరిగిందని, 3నవంబర్ నాటికి 2331 గృహాలకు గాను 48490 మంది ఓటర్లు ఇంకనూ పెండింగ్ ఉన్నారని, ఇందులో నేటి వరకు 40.5 శాతం పురోగతి ఉందని, జంక్ క్యారక్టర్ లు, జీరో డోర్ నంబర్లు సవరణలో 73.5 శాతం పురోగతి సాధించామని, ఎస్ ఎస్ ఆర్ 2024 తుది ప్రచురణ నాటికి పెండింగ్ అన్నింటిని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను 288 సెక్టార్లుగా విభజించి, 288 రూట్ ఆఫీసర్లను నియామకం చేయనున్నామని తెలిపారు. సమస్యాత్మక, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడైతే 90 శాతం పైగా పోలింగ్ జరిగినవి, గతంలో 10 శాతానికి లోపు ఓట్లు పోల్ అయిన కేంద్రాలను, ఒక వర్గానికి చెందిన వారిని ఓటు వేయకుండా నిలువరించిన దాఖలాలు ఉన్న, గత ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించబడిన, సమస్యాత్మకంగా గుర్తించబడిన పోలింగ్ కేంద్రాల జాబితా సిద్ధం చేసి, సంబంధిత ఈఆర్ఓ, సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు సంయుక్తంగా సందర్శించి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సాయుధ బలగాల అంచనాల తయారీ వంటివి చేపడుతున్నామని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఏదైనా తమకు ఫిర్యాదులు ఉంటే తమ దృష్టికి తెస్తే, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమీక్షలో రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి పులివర్తి సుధా రెడ్డి, మనోహరాచారీ, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్ర మోహన్ రెడ్డి, బిజెపి పార్టీ పురుషోత్తం నాయుడు, కాంగ్రెస్ పార్టీ రవి,ఈ ఆర్ ఓ లు హరిత, నిషాంత్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, శ్రీనివాసులు, ఎన్నికల సెక్షన్ తసిల్దార్ చంద్ర శేఖర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కేంద్ర బృందం పరిశీలన

(మొదటి పేజీ తరువాయి) వీరితో పాటు రాష్ట్ర అపార్డ్ జాయింట్ డైరెక్టర్ దోసిరెడ్డి హాజరయ్యారు. వీరిలో కొందరు తొట్టంబేడు మం డలంలో పర్యటించారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలో పని చేసే అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తు న్న పథకాల క్షేత్రస్థాయి స్థితిగతులు తెలుసుకోవడానికి వీరికి శిక్షణ, క్షేత్ర పరిశీలన ఏర్పాటు చేసినట్లు అపార్ట్ జాయింట్ డైరెక్టర్ దోసిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. వీరు మండలంలో రీసర్వే, భూరక్ష కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఏయే పథకాలు అమలు చేస్తున్నారో సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. విద్యావిధానంపై ఆరా తీశారు. అదేవిధంగా రోడ్లు, పంచాయతీ భవనాలు గురించి తెలుసుకున్నారు. దిశ యాప్ ఎలా అమలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం పంచాయతీ డెవలప్మెంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమంపై ఆరా తీశారు. అంగన్ వాడీ పథకం ఎలా అమలు చేస్తున్నారో ఆరా తీశారు. వీరి ద్వారా పథకాల అమలు తీరును పరిశీలించి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే చారిత్రక, భౌగోళిక ప్రసిద్ధమైన వాటిని సందర్శించి వాటికి సంబంధించి అవగాహన కల్పించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంజు తన్వార్, అనిషా జైన్, దివ్యాన్సీ త్రిపాఠి, సునీల్ కుమార్ మీనా, ప్రియాంక మీనా, అరవింద్ కుమార్ కర్వ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ పోలీసుల పనితీరు భేష్

(మొదటి పేజీ తరువాయి) క్లిక్ చేయగా మొత్తం 2,12,787/- రూపాయలు పోగొట్టుకోవడం జరిగినది. వెంటనే తిరుపతి సైబర్ క్రైమ్ ఆఫీస్ ను సంప్రదించగా, సైబర్ క్రైమ్ పోలీసులు అది ఫేక్ ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్ కార్డ్ డిపార్ట్మెంట్ అని గుర్తించి వెంటనే 1,70, 941/- రూపాయలను ఆమె బ్యాంక్ ఖాతాకు రిఫండ్ చేయించడం జరిగినది.తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండు ఒక ఐటీ ఉద్యోగి అయిన మహిళకు కొత్తగా ఐసిఐసిఐ క్రెడిట్ కార్డు వచ్చింది. తరువాత ఐసిఐసిఐ కస్టమర్ కేర్ నుండి కాల్ చేస్తున్నామని కాల్ చేసి, మీరు కేవైసీ అప్డేట్ చేసుకోవాలి ఓటిపి చెప్పమనగా, ఆమె వెంటనే ఓటిపి చెప్పడం వలన మొత్తం 4,23,048/- రూపాయలు పోగొట్టుకోవడం జరిగినది. వెంటనే తిరుపతి సైబర్ క్రైమ్ ఆఫీస్ ను సంప్రదించగా, సైబర్ క్రైమ్ పోలీసులు అది ఫేక్ ఐసిఐసిఐ బ్యాంకు కస్టమర్ కేర్ అని గుర్తించి వెంటనే 2,16,857/- రూపాయలను ఆమె బ్యాంక్ ఖాతాకు రిఫండ్ చేయిం చడం జరిగినది. రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేయు ఒక రైల్వే ఉద్యోగి అయిన ఒక వ్యక్తికి, మీ ఐసిఐసిఐ క్రెడిట్ కార్డు అమౌంట్ ఇంక్రీజ్ చేస్తామని ఓటిపి చెప్పమ నగా, అతను వెంటనే ఓటిపి చెప్పడం వలన మొత్తం 1,58,668/- రూపాయలు పోగొట్టుకోవడం జరిగినది. వెంటనే తిరుపతి సైబర్ క్రైమ్ ఆఫీస్ ను సంప్రదించగా, సైబర్ క్రైమ్ పోలీసులు అది ఫేక్ ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్ కార్డ్ డిపార్ట్మెంట్ అని గుర్తించి వెంటనే 1,42,627/- రూపాయలను సదరు వ్యక్తి యొక్క బ్యాంక్ ఖాతాకు రిఫండ్ చేయించడం జరిగినది. శ్రీకాళహస్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేయు సచివాలయ మహిళా పోలీస్ ఉద్యోగికి, ఐసిఐసిఐ క్రెడిట్ కార్డు రివార్డ్ పాయింట్స్ ని క్యాష్ గా కన్వర్ట్ చేస్తామని ఓటిపి చెప్పమనగా, ఆమె వెంటనే ఓటిపి చెప్పడం వలన మొత్తం 68,000/- రూపాయలు పోగొట్టుకోవడం జరిగినది. వెంటనే తిరుపతి సైబర్ క్రైమ్ ఆఫీస్ ను సంప్రదించగా, సైబర్ క్రైమ్ పోలీసులు అది ఫేక్ ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్ కార్డ్ డిపార్ట్మెంట్ అని గుర్తించి వెంటనే పోగొట్టుకున్న మొత్తం డబ్బులను 68,000/- రూపాయలను ఆమె బ్యాంకు ఖాతాకు రిఫండ్ చేయించడం జరిగినది. ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండు ఒక మహిళ యొక్క అకౌంట్ నుండి ఆమెకు తెలియకుండా .1,80,000/- రూపాయలు డెబిట్ అవడంతో, వెంటనే తిరుపతి సైబర్ క్రైమ్ ఆఫీస్ ను సంప్రదించగా, సైబర్ క్రైమ్ పోలీసులు అన్-ఆర్థరైజ్డ్ ట్రాన్సాక్షన్ గా గుర్తించి వెంటనే మొత్తం అమౌంట్ .1,80,000/- రూపాయలను బాధితురాలి అకౌంట్ కి రిఫండ్ చేయించడం జరిగినది.తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండు ఒక మహిళ జాబ్ ఫ్రాడ్ వలన.97,000/- రూపాయలను పోగొట్టుకోగా, ఆమె అప్రమత్తమై ఒక గంట వ్యవధిలోనే సైబర్ క్రైమ్ ఆఫీస్కి వెళ్లి ఫిర్యాదు చేయడం వలన సదరు మొత్తం .97,000/- రూపా యలను తిరిగి ఆమె బ్యాంకు ఖాతాకు రిఫండ్ చేయించడం జరిగినది.

ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి రాగి వైర్లు చోరీ

విశాలాంధ్ర - చిత్తూరు : జి.డి.నెల్లూరు మండలంలోని నూతన గణేష్ పురం గ్రామంలో ఓ రైతుకు చెందిన ట్రాన్స్ఫార్మర్ ను పగలగొట్టి అందులోని రాగి వైర్లను చోరీ చేసుకుని వెళ్ళిన సంఘటన జరిగింది ఇందుకు సంబంధించి బాధ్యత రైతు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గంగాధర నెల్లూరు మండలం ఆంబోదరపల్లి పంచాయతీ నూతన గణేష్ పురం గ్రామంలో గల గోవింద రెడ్డి కుమారుడు రామస్వామిరెడ్డికి చెందిన పొలంలో సోమవారం అర్ధరాత్రి మొదటగా ట్రాన్స్ఫార్మర్ ను విద్యుత్ స్తంభం నుంచి దించేసి పగుల గొట్ట కుండా వెళ్లిపోయారన్నారు. దీంతో ఆవలకొండలో విద్యుత్ అధికారు లకు సమాచారం ఇచ్చామని , వారు సంఘటన స్థలానికి వచ్చి చూసి ఉన్నతాధి కార్లుకు స్థానిక విద్యుత్ అధికారులు సమాచారం చేరవేశారు. అయితే మంగళ వారం అర్ధరాత్రి యథాప్రకారంగా గుర్తుతెలియని వ్యక్తులు మళ్ళీ ఆ చోటికి వచ్చి కిందపడదోసిన ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి అందులోని రాగివైర్లను చోరీచేసుకుని వెళ్లినట్టు బుధవారం ఉదయం బాధిత రైతు కుటుంబంలోని సభ్యులు పొలం దగ్గర వెళ్ళినప్పుడు గుర్తించామ న్నారు. ఈవిషయం తెలిసిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు, పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసినట్లు రైతు పేర్కొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా గిద్దలూరి మనోజ్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీల ఆదేశాల మేరకు విజయ వాడలో భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా గూడూరు పట్టణానికి చెందిన మాజీ ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మనోజ్ కుమార్ని ఎంపిక చేశారు. మనోజ్ కుమార్ గతం లో ఏబీవీపీ నగర స్థాయి నుండి జాతీ యస్థాయి వరకు విద్యార్థి ఉద్యమాలలో పాల్గొని విద్యార్థి సమస్యలు పరిష్కరించారు. అనంత రం బీజేవైఎం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మనోజ్ ను, భారతీయ జనతా పార్టీ గుర్తించి పార్టీ యువత విభాగ మైన భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపిక చేసినట్టు ఉత్తర్వులు జారీ చేశారు. మనోజ్ కుమార్ ఎంపిక పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

సాధాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - బాలాయపల్లి : ప్రజాసమస్యల పరి ష్కారం కోసం నిర్వ హించే మండల సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా ముగించారు. బాలా యపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణం లోని వైస్సార్ క్రాంతి పథం సమావేశ మందిరం లో బుధవారం ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సర్వ సభ్య సమావే శాన్ని నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో మండలంలోని సమస్యలపై విన్నవించుకుంటే సమస్యలను పరిష్కరించే విధంగా సహకరించాలని అధికారులకు ఎంపీపీ సూచిం చారు. విద్యుత్ శాఖాఏఈ సమావేశానికి ఆలస్యం గా రావడం పై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమా వేశంలో ప్రజల సమస్యలు చెగుతున్నామే తప్ప రెండేళ్లుగా ఏ ఒక్క సమస్యా పరిష్కారం కాలేదని తాగునీటి మోటార్లు వద్ద తీగలు తెగిపోయినా కనీసం విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నామని ఎంపీ టీసీ చంద్రమౌళి సభ దృష్టికి తీసుకొని వచ్చారు.బిల్డింగ్ రిపేర్ చేయి ంచం డి అయ్యా.. ...స్థానిక పశువైద్య శాల ను రిపేర్ చేయిం చాలని మం దు లు అన్ని తడిసిపోతు న్నాయి అని విధులు నిర్వహిం చలేకపోతున్నామని పశు వైద్యశాల డాక్టర్ సుధీర్ సభ దృష్టి కి తీసు కునివచ్చారు.మా పరిధి కాదు.... ఎంపీడీఓ :మండలంలోని వెంగమాంబ పురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొంతమేరకు ప్రహరీ గోడ కట్టి వదిలే శారు. కళాశాల ప్రాంగణం మొత్తం పహరి గోడ నిర్మిం చాలని గ్రామ సర్పంచి బాపనపల్లి వెంకటసుబ్బయ్య కోరారు. దీం తో ఎంపీడీవో ప్రమీ ల రాణి మాట్లాడుతూ మా పరిధి కాదని చెప్పింది. సర్వసభ్య సమావేశం నిర్వహించు కునేదే గ్రామీణ ప్రాంతాల లో ఏ ఏ అవసరత ఉన్నాయో ఆ పనులకు సంబంధించి అజెండాలో నమోదు చేసుకొని సంబంధిత అధికా రులకు తెలియజేయాల్సిన అధికారి ఏకంగా మాకు సంబంధం లేదు అనడంతో ఇక ఈ సర్వ సభ్య సమావేశం ఎందుకు అనే ఆలో చన ప్రజాప్రతినిధులకి కలి గింది. ఆర్ ఈ ఓ. రీజనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్కి సర్వసభ్య సమావేశంలో జరిగిన సమస్య తెలియజే యాల్సిన అధికారి అలా మాట్లాడడం సరికాదని గుసగు సలా డుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలశాఖఅధికారులు ,ఎంపీటీసీలు, సర్పంచులుపాల్గొన్నారు.

వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి విశేష స్పందన

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని కుమ్మర్ నత్తం గ్రామంలో మండల సచివాలయాల వైసీపీ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు వృద్ధులు యువకులు అధిక సంఖ్యలో రావడంతో విశేషా స్పందన రావడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి పీకేఎం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు మరల ప్రజలుకు ఉండాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాబోయే 2024 ఎన్నికల్లో అధికారంలోకి రావాలని కోరడం జరిగింది ఎన్నడు లేని విధంగా ప్రతి గ్రామంలో రైతులకు ప్రజలకు కావాల్సిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించడం కోసం సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు గ్రామాల్లో తీసుకుని రావడం జరిగిందన్నారు వీటి ద్వారా ఎప్పటికప్పుడు మెరుగైన సంక్షేమం అందించడం జరిగిందన్నారు



సంక్షేమ పథకాలు అమలు తీరును పరిశీ లించడానికి ఒక వాలంటీర్ను ఏర్పాటు చేసి వారి ద్వారా పర్య వేక్షించడం జరిగిం దన్నారు గ్రామ గ్రామాన వాటర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి ప్రజలకు శు ద్ధిచేసిన మంచినీటిని ఇంటింటా పంపిణీ చేయడం జరిగింది ఇలా ప్రజలకు అవసరమైన అన్నిటిని అడగకముందే అందిస్తున్న మన నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్రెడ్డికి ప్రజలంతా 20 24 ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి జ్ఞాన ప్రసన్న చంద్రా రెడ్డి యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి చెంగారెడ్డి నాయ కులు జయరాంరెడ్డి గ్రామ కన్వీనర్ కంచి గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం, రైతు భరోసా కేంద్రంలను ప్రారంబించిన మంత్రి రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలోని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు ఆర్కే రోజా వడమాలపేట మండలం తిరుమణ్యం సచివాలయం నందు అంచున వ్యాయామం రూపాయి 40.00 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనము, రూ.21.80 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం మొత్తం రూ.61.80 లక్షలతో కేంద్రాలను ప్రారంభోత్సవం బుధవారం చేశారు ఈ సందర్భంగా మంత్రి తిరుమణ్యం వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు ప్రజలు మంత్రి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీలు సర్పంచులు కోఆప్షన్ సభ్యులు డైరెక్టర్లు పార్టీ కన్వీనర్ సచివాలయం, ఎంపిటిసిలు, పార్టీ కన్వీనర్, జెసిఎస్ కన్వీనర్, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలకన్నా మించిన మిత్రులు వుండరు

విశాలాంధ్ర - చంద్రగిరి: సమాజంలో పుస్తకాలు కన్నా మించిన మిత్రులు ఉండరని చంద్రగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు నయినారు మధుబాల, కార్యదర్శి శర్మ ల ఆదేశాల మేరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను చంద్రగిరి శాఖ గ్రంథాలయ అధికారిణి రెడ్డమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రంథాలయ భవనం నుంచి టవర్ క్లాక్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పుస్తక పట్టణం ఒక మంచి అలవాటని చెప్పారు. పుస్తకం హస్తభూషణం అని పెద్దలు చెప్పేవారని గుర్తు చేశారు. గ్రంథాలయంలో అన్ని రకాల విజ్ఞానాల కు సంబంధించిన పుస్తకాలు ఉండటం వలన స్థానికులు సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు. క్రమం తప్పకుండా గ్రంథాలయాని కి వెళ్లి పుస్తకాలను చదవటం అలవాటు చేసుకోవాలని వారోత్సవాలలో రోజువారి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ శాఖ అధికారిణి రెడ్డెమ్మ చెప్పారు. విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

జనసేన చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా దేవర మనోహర్

విశాలాంధ్ర -చంద్రగిరి: నియోజకవర్గం అసెంబ్లీ నియోజకవర్గాల తెదేపా - జనసేన సమన్వ జనసేన జిల్లా కార్యదర్శి దేవర మనోహర్ కు తెదేపా- జనసేన కుసమన్వయ బాధ్యతలు అప్పగించారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం యర్రావారిపాలెం మండలానికి చెందిన మనోహర్ ను చంద్రగిరి నియోజకవర్గ జనసేన సమన్వయ బాధ్యుడుగా నియామించారు. అధికార వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ఇసుక మట్టి భూదందలపై ఆయన పోరాటం చేయటమే కాకుండా జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వంతో పోరాడి న్యాయం చేస్తూ పార్టీ నుంచి ప్రజలకి తీసుకెళ్లారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆయన పరితీరును గుర్తించి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గం అసెంబ్లీ నియోజకవర్గాల తెదేపా - జనసేన సమన్వయ బాధ్యుడుగా చంద్రగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ గా దేవర మనోహర్ నియామకం జనసేన పార్టీ అధిష్టానం ఉత్తర్వులు విడుదల చేశారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్,పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్,జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ మరియు పార్టీ పెద్దలకు, తనతో కలిసి నడిచిన ప్రతి జనసేన నాయకులకు, వీర మహిళలకి, జనసైనికులకు దేవర మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సుందరగిరి అయ్యప్ప పడిపూజ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం ఐతేపల్లి సమీపంలోని సుందరగిరిలో వెలసి ఉన్న ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాస మండల పూజ ప్రారంభోత్సవం సందర్భంగా కనుల విందుగా 18 పడి కట్ల పూజలు నిర్వహించారు. కేరళ లోని శబరిగిరి అయ్యప్ప స్వామి ఆలయంలోని తాంత్రిక స్వాములచే ఈ పడికట్ల పూజ చేపట్టారు. ఈ సందర్భాన్నే పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి అయ్యప్ప స్వామి తో పాటు అగ్రజుడైన వినాయక స్వామికి, అనుజుడైన సుబ్రమణ్య స్వామికి, దుర్గాదేవికి, మంజుమాతకు ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందుగా సుమారు 300 కిలోల పుష్పాలతో స్వామివారికి పుష్పాభిషేకం గావించారు. 18 పడికట్లను నానా రంగుల పూలమాలలతో అలంకరించారు. ప్రతి మెట్టుకు ఒక దీపాన్ని ఏర్పాటు చేశారు. కేరళ వాయిద్యాలు వాయిస్తూ ఉంటే అర్చక స్వాములు తొలిమెట్టు నుంచి పూజలు ప్రారంభించారు. 18 పడికట్లకు అయ్యప్ప స్వామి వారి ప్రార్థనతో పూజలు చేశారు. గురుస్వాములు గణేశ శరణతో భజనలు ప్రారంభించారు. సుబ్రమణ్య స్వామి, శక్తి అమ్మవారిని ,శ్రీ వెంకటేశ్వర స్వామిని, ఈశ్వరునితో పాటు పలువురు దేవతలను పూజకు ఆహ్వానిస్తూ భజన చేశారు. గురుస్వాములు అయ్యప్ప స్వామి వారి మహిమలను వర్ణిస్తూ భజన గీతాలతో ఆరాధించారు. అయ్యప్ప స్వామి వారి మాలధారణ చేసిన పలువురు భక్తులు భజనలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగితేలారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించి అన్నప్రసాద వితరణగావించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీ లెక్కల పురుషోత్తమ నాయుడు మాట్లాడుతూ ఈ ఆలయాన్ని 2007వ సంవత్సరం ప్రారంభించబడి 2023 వరకు అందరి సహాయ సహకారాలతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ అయ్యప్ప స్వామి గుట్టకు ప్రత్యేకత ఉందని తాను ఈ ఆలయ పనులు ప్రారంభించక ముందు చానా దీనావస్థలో ఉన్నానని ఆలయాన్ని ప్రారంభించినప్పటి నుంచి తనకు అన్ని శుభాలే కలుగుతుండటం నిదర్శనం అన్నారు. ఈ పడిపూజ కార్యక్రమానికి ప్రతి ఏడాది భక్తులు నానాటికి పెరుగుతున్నారని ప్రస్తుతం సుమారు 4000 మంది భక్తులు హాజరవుతారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కేరళ (నంబూద్రి) ప్రదాన అర్చకులు త్రివిక్రమ్ గురుస్వాములు వేణుగోపాల స్వామి ,చంద్ర స్వామి, మోహన్ స్వామి, పలువురు అయ్యప్ప మాల ధారణ భక్తులు, పెద్ద ఎత్తున సాదరణ భక్తులు పాల్గొన్నారు.

ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేతారి రాధాకృష్ణ పిలుపు

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి నగర కార్యదర్శి వర్గ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ పిలుపు డిసెంబర్ 17 ,18, 19 తేదీల్లో శ్రీకాళహస్తిలో జిల్లా మహాసభలు ఏఐటియుసి తిరుపతి నగర కార్యదర్శి వర్గ సమావేశం బైరాగి పట్టెడ. లో గంధమనేని శివయ్య భవన్లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేతారి రాధాకృష్ణ హాజరై ప్రసంగించారు. జిల్లాల విభజన తరువాత తిరుపతి జిల్లాలో మొదటిసారిగా ప్రథమ మహాసభను శ్రీకాళహస్తి పట్టణంలో డిసెంబర్ 17, 18 ,19 తేదీల్లో మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తున్నామని తిరుపతి నగరం నుండి పెద్ద ఎత్తున కార్మికులను కాళహస్తికి సమీకరించాలని .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు రూపకల్పన ఈ మహాసభలో చేయడం జరుగుతుందని మొదటి రోజు భారీ బహిరంగ సభ రెండు మూడో రోజులు ప్రతినిధుల సభలు నిర్వహించడం జరుగుతుందని చివరి రోజు నూతన జిల్లా నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది అని ఆయన అన్నారు.నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి మాట్లాడుతూ తిరుపతి నుండి అన్ని సంఘాల సమావేశాలు నిర్వహించి 17వ తేదీన కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించాలని తిరుపతి నగరం నుండి 2 వేల మందికి తక్కువ లేకుండా సమీకరణకు ప్లాన్ రూపొందించడం జరిగింది. అలాగే తిరుపతి నగరంలో ఉన్న అన్ని కార్మిక రంగాల సమావేశాలు జలపాలని ప్రతినిధులను ఎంపిక చేయాలి . ప్రతినిధులు మూడు రోజులు అక్కడే ఉండే విధంగా రావడానికి కృషి చేయాలి అని సమావేశం తీర్మానించింది.ఇంకా ఈ సమావేశంకు నగర అధ్యక్షులు కేవైరాజా అధ్యక్షత వహించడం జరిగింది ఈ సమావేశంలో విశ్వనాథం, శివ, శ్రీనివాసులు, గోవిందస్వామి, ఏపీ.బాల, నాయక్ ,వెంకటేష్ ,బాబు,మీనా ,రైల్వే బాల, జి.గణేష్ ,దొరస్వామి, మురుగేష్ సురేష్, అల్లాబక్షు ,ప్రమీల పాల్గొన్నారు.

ఘనంగా జనజాతీయ గౌరవ దినోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి : బిర్సా ముండా జన్మదినాన్ని దేశమంతా జనజాతీయ గౌరవ దినోత్సవం జరుపుకోవడానికి కారణం ఒక గిరిజన వ్యక్తిగా స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతి రేకంగా పోరాడి సమాజానికి ఎంతో మేలుచేసి నందునే అని జిల్లా కలెక్టర్ కె .వెంకటరమణా రెడ్డి అన్నారు.బుధవారం ఉదయం స్థానిక గిరిజన భవన్ లో జనజాతీయ గౌరవ దినోత్సవం 2023 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రహ్మణ్యం,రాష్ట్ర ఎస్.టి. కమిషన్ మెంబర్ వడిత్యా శంకర్ నాయక్ , స్థానిక గిరిజిన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి మేలు చేసిన వ్యక్తుల జన్మ దినం, వర్ధంతి రోజుల్లో వారిని గుర్తుచేసుకుని వారి ఆశయాలను, స్ఫూర్తిని మనం అనుసరించాలని అన్నారు. బిర్సా ముండా జీవించిన కాలం 25 సంవత్సరాలు అయినా 150 సంవత్సరాలు ముందు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి , నేటి జార్ఖాండ్‌లో బీహార్ లో ఇప్పటికి దేవుడిగా పూజిస్తున్నారంటేనే చిన్న వయస్సులోనే దేశానికి ఎంత మేలు చేసివుంటారో మనకు అర్థం అవుతుందని, ఆయన జన్మదినాన్ని నేడు మనం జనజాతీయ గౌరవ దినోత్సవం జరుపుకుం టున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు విద్యకు , వైద్యానికి ప్రత్యేక దృష్టి పెట్టి నాడు - నేడు తో అన్నివసతులు అందుబాటులోకి తెచ్చిందని, అట్టడుగు వర్గాల వారు మహానుబావుల జయంతి, వర్ధంతుల రోజు గుర్తుచేసుకుని, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ను అంది పుచ్చుకుని విద్యార్థులు విద్యావంతులుగా దేశానికి కీర్తిని నింపడంతో పాటు ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు. శాసన మండలి సభ్యులు సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజల వెనుకుబాటుతనానికి ఆత్మస్థైర్యం లేకపోవడమే కారణమని అన్నారు. ఎంతోమంది నా సహచర డాక్టర్లు వారి పిల్లలను ఐఎఎస్ , ఐపిఎస్ , వంటి వున్నత పదవులు వచ్చేలా చదివించి ఆత్మస్థైర్యం నింపారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాదయాత్రలో స్వయంగా విని, చూసిన, ఇచ్చిన మాట మేరకు విద్యకు , వైద్యానికి పెద్ద పీట వేసారని అన్నారు. రాష్ట్ర ఎస్.టి.కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ప్రసంగిస్తూ ఒక గిరిజన బిడ్డ బిర్సా ముండా జయంతిని(15 నవంబరు 1875) జన జాతీయ గౌరవ దినోత్సవం గా 15 నవంబర్ 2021 నుండి భారత ప్రభుత్వ గిరిజన స్వాతంత్ర్య సమరయోధులందరికీ గౌరవం ఇవ్వడానికి ,గిరిజన ప్రాంతాల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ప్రయత్నాలను పునరుజ్జీవింపజేయడానికి నిర్ణయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు మంత్రి , ఉప ముఖ్యమంత్రి , కార్పోరేషన్ చైర్మన్లు , ఎం.ఎల్.సి. పదవులు, టిటిడి , శ్రీశైలం బోర్డులలో సభ్యుల పదవులు ఎస్ .టి.కమిషన్ ఏర్పాటు వంటివి చేపట్టి గిరిజనులకు పెద్ద పీట వేసారని అన్నారు. గిరిజనులు హక్కులకోసం ఐక్యతతో పోరాడాలని, పెద్ద చదువులు చదువుకోవాలని సమాజంలో వున్నత స్థాయికి ఎదగాలని అన్నారు.జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సూర్యనారాయణ స్వాగతోపన్యాసం చేపట్టి, జ్యోతిని వెలిగించి స్వాతంత్ర సమరయోధ గిరిజన నాయకుల చిత్రపటానికి పూలు సమర్పించి,విద్యార్థుల సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించి సభను ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అధికారి పెంచల కిషోర్,గిరిజన సంఘాల నాయకులు అక్కులప్ప నాయక్, చిరంజీవి, రఘురాం, సరస్వతి, కోటయ్య, ప్రబావతి, చంద్రశేఖర్, సూర్యప్రకాష్ , కలావతి, వసంతమ్మ, మల్లిఖార్జున, రామచంద్రయ్య, రామయ్య, పాండురంగ విటల్, వెంకటే శ్వర్లు,గిరిజన విద్యార్థులు, పాల్గొని ప్రసంగించారు.

బిర్సాముండా గారి జయంతి

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని దళిత వాడలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గిరిజన నాయకుడు శ్రీ భగవాన్ బిర్సా ముండా గారి జయంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలమనేరు పట్టణ బిజెపి అధ్యక్షుడు అబ్బూరి తాతయ్య ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు ఎస్టీల గురించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి రమాదేవి,లతోపాటు మహిళలు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బిజేంద్రర్ రెడ్డి ఆళ్లగడ్డ దేవినేని అవినాష్ బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి దర్శనానంతరం రంగనాయక మండపంలో స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు జ్ఞాపకలను అందజేశారు.

ఘనంగా చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కిలివేటి

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక జన్మదిన వేడుకలను బుధవారం నాయుడుపేట ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చైర్ పర్సన్ కటికం దీపిక కు శాలువాలు కప్పి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి పలువురు వైసిపి నాయకులు చైర్ పర్సన్ దీపికకు శాలవాలు కప్పి పూలమాలవేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, చదలవాడ కుమార్, కావేరి పాకం అశోక్ కుమార్ ,గందవల్లి సిద్దయ్య, కటకం జయ రామయ్య, నల్లూరు ప్రకాష్ , ఈదారత్నశ్రీ,పేట చంద్రారెడ్డి, కుబేరుమణి షేక్ రహమతుల్లా,మెస్ భాస్కర్ రెడ్డి,చేవూరు చెంగయ్య, ముత్యాల రెడ్డి, సాదు మోహన్ పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

గురుదక్షిణామూర్తికి రూ.2.50లక్షల వెండి ఉరువులు వితరణ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి బుధవారం వెంకటగిరికి చెందిన బాలాజీ షాపింగ్ మాల్ అధినేత బాలాజీ, బాలకృష్ణ, వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి సుమారు రూ. 2.50లక్షల విలువ చేసే కలశం చెంబు, అభిషేకం గిన్నె,కర్పూర కళ ,గంట ,తీర్థం శంఖం విరాళంగా అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అం జూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ యుగంధర్, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, అర్చకులు రామకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణంపల్లి దళితవాడ సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం కృష్ణంపల్లె దళితవాడ సమస్యలు వెంటనే పరిష్కరించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాళయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నేత జె.తులసిరాజన్ డిమాండు చేశారు. ఈ మేరకు వారు బుధవారం ఏర్పేడు రెవిన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చిన్నం కాళయ్య, జె తులసిరాజన్ మాట్లాడుతూ... కృష్ణంపల్లి దళితవాడ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ వారు తిరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదన్నారు.. సీజేఎఫ్ సొసైటీ భూములకు 20 అడుగులు దారి కావాలని ఎప్పటినుంచో దళితులు అడుగుతున్నారన్నారు. అయినా ఇంతవరకు సమస్య పరిష్కరించలేదన్నారు. అదేవిధంగా స్మశానవాటిక ఆక్రమణ చేసినా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి కృష్ణంపల్లి గ్రామ కమిటీ కార్యదర్శి టి చలపతి, ఆర్ సరోజమ్మ, కృష్ణం పల్లి గ్రామ ప్రజలు కె. చంద్ర రెడ్డి, జి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి శాఖా గ్రంథాలయం నందు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శ్రీ కాళహస్తి శాఖా గ్రంథాలయము నందు పుస్తక ప్రదర్శన కార్యక్రమమును బుధవారం నిర్వహించారు. ఈ పుస్తక ప్రదర్శనలో ఆధ్యాత్మిక, కథలు, జీవిత చరిత్రలు, నవలలు పోటీ పరీక్షలు, వివిధ పుస్తకములను పుస్తక ప్రదర్శనగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే పుస్తక పఠనం అలవర్చు కోవాలని, పుస్తక పఠనం విద్యార్థి ఏకాగ్రతను పెంచుతుందన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం చేయాలని, దీని వలన విద్యార్థులకు విద్యా జ్ఞానం పెరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లోప్రధానోపాధ్యాయురాలు కె.రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీకాంతమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన వైఎస్ఆర్ సిపి నాయకులు

విశాలాంధ్ర - రామచంద్రపురం: మండలంలోని కుప్పం కుప్పం బాదూరు డివిజన్, ఎమ్మెల్యే కార్యాలయం పి ఆర్ ఓ రవి తల్లి లక్ష్మీకాంతమ్మ ఉదయం మృతిచెందారు మరణ వార్త తెలుసుకున్న మండల జడ్పిటిసి ఢిల్లీ రాణీ భర్త భానుకు మార్ రెడ్డి తనతో పాటు వైసిపి పార్టీ అధ్యక్షులు పార్టీ అధ్య క్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, కమ్మపల్లి,ఎంపిటిసి రాజేష్ , సోషియల్ మీడియా కోఆర్డినేటర్ సెందిల్ కుమార్లు మృతదే హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తమ ప్రగాఢ సం తాపం వ్యక్తం చేశారు మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం చంద్రగిరి శాసనసభ్యులు గౌరవనీయులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దహన క్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు.

పంచాయతీ ఆదాయానికి గండి కొట్టొద్దు

విశాలాంధ్ర-కోట : కోట పంచాయితీకి రావాల్సిన ఆదాయానికి గండి కొట్టొద్దు అంటూ టిడిపి ఎంపీటీసీ సభ్యులు షేక్ షంషుద్దీన్ డిమాండ్ చేశారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భవానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ కోట పంచాయితీలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద 1360/2 సర్వే నంబరులోఉన్న 23 దుకాణాలు ను పంచాయితీ స్వాధీనం చేసుకునేలా 2018లో కోట న్యాయస్థానం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయని చెప్పారు. అయితే అధికారులు నేటికి పంచాయితీ స్వాధీనం చేసుకుకొక పోవడంతో నెల నెలా వచ్చే అద్దెలు ఏమవుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. బినామీలు దుకాణాలు వారి ఆధీనంలో ఉంచుకుని వేలరూపాయలు అద్దెకు ఇస్తున్నారని ఆరోపించారు.తద్వారా పంచాయితీకి రావాల్సి రాబడి లక్షల రూపాయలు నష్టం జరుగుతున్నట్లు తెలిపారు.అధికారులు ఇప్పటికైనా స్పందించాలని లేదంటే నిరాహారదీక్ష చేసేందుకైనా సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నౌషాద్, నాయబ్ రసూల్,బాబు తదితరులు పాల్గొన్నారు.

జగన్ తోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-కోట :జగన్ ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావడంతోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అందరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోయాడని గూడూరు శాసనసభ్యుడు వెలగపల్లి వరప్రసాదరావు పేర్కొన్నారు.కోట మండలం చంద్రశేఖరపురం గ్రామంలో బుధవారం ఆంధ్రకు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు నాడు నేడు,జగనన్న ఆరోగ్య సురక్ష వంటిఎన్నో వినూత్న పథకాలు ప్రవేశపెట్టి జన రంజికంగా పాలన కొనసాగిస్తున్నారని మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ సంపత్ కుమార్ రెడ్డి,ఉపసర్పంచ్ విజయసారథి రెడ్డి, నాయకులు షనిల్ రెడ్డి,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మరమ్మత్తులు పనులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో వీధి పనులు బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీ ఉపసర్పంచ్ కే ఎం రాజా బుధవారం మరమ్మత్తు పనులు చేపట్టారు. పంచాయతీ పరిధిలో వర్షపు నీరు వీధిలో నిలబడకుండా జెసిబి యంత్రంతో ఎత్తు పొలాలు సరిదిద్ది వాహనాలు రాకపోకలకు సరళపరచడం జరిగింది. పారిశుధ్య పనులు, బజార్ వీధులు వ్యాపారస్తులకు ఆటంకం కలగకుండా మట్టి దిబ్బలు చదరం చేయడం చేయించారు, రోడ్డుకి ఇరువైపుల నీరు నిల్వచేరకుండా పనులు చేయించారు.

సూత్రదారులని పట్టుకున్నారు - పాత్రదారులని వదిలేసారు

విశాలాంధ్ర - బాలాయపల్లి : అక్రమంగా తెల్లరాయి తవ్వి తరలిసిస్తున్న పాత్రదారులను వదిలేసి, సూత్రదారులను పట్టుకొని నామమాత్రపు కేసు నమోదు చేశారు. మంగళవారం ఎన్ సి కండ్రిగ దగ్గర అక్రమంగా తవ్వి తరలిస్తున్న తెల్లరాయి, టిప్పర్, జెసిబి ని తహసీల్దార్ శ్రీనివాసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారం లో పెద్దలు ఉన్నారని తెలిసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కూలి కి వచ్చే టిప్పర్ డ్రైవర్, జెసిబి ఆపరేటర్,తో పాటు మరో వ్యక్తి పై కేసు నమోదు చేసి సూత్రదారులను ను వదిలేసారని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఇప్పటికైనా సూత్రదారులు పై చర్యలు తీసుకొని విలువైన ప్రభుత్వ ఖనిజాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

ఇంటర్ టోర్నమెంట్ పోటీలలో మెరిసిన సత్యవేడు డిగ్రీ విద్యార్థులు

విశాలాంధ్ర- సత్యవేడు:తిరుపతి ఎస్వి యూనివర్సిటీలో బుధవారం జరిగిన ఇంటర్ కొలిజియట్ పోటీలలో సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. యూనివర్సిటీలో నిర్వహించిన టోర్నమెంట్లో టెన్నిస్ డబల్స్ విభాగంలో డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు చేతన్,బాబు పాల్గొన్నారు.ఇందులో అద్భుతమైన ఆటతీరు కనబరచి రన్నర్సా నిలిచారు.వీరిని కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు, పలువురు అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఈ పోటీలలో ముప్పై కళాశాల నుంచి విద్యార్థులు పాల్గొనగా ఇందులో తమ కళాశాల విద్యార్థులు రన్నర్గా నిలవడం సంతోషంగా ఉందన్నారు.

జగనన్నే మళ్ళీ రావాలి
. వెందోటి కార్తీక్ రెడ్డి

విశాలాంధ్ర -బాలాయపల్లి : 2024 లో మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని మండల వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం మండలం లోని హస్తకావేరి సచివాలయం లో జగనన్నే ఎందుకు రావాలంటే కార్యక్రమం ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు కాలంలో కరోనా వచ్చిన సంక్షేమ పథకాలు ఆపకుండా కొనసాగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. హస్తకావేరి సచివాలయం పరిధిలో 33పథకాలు కు గాను పదమూడు కోట్లు రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యం కు పెద్ద పీట వేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి ఆయనను ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ప్రమీల రాణి మండల సచివాలయం కన్వీనర్ బంగారు ప్రసాద్ చౌదరి , , నాయకులు మల్లెమాల గోపీకృష్ణా రెడ్డి,మహేష్ నాయుడు ,గురుస్వామి, సిద్దయ్య కాటూరు ప్రసాద్ రెడ్డి,వైస్సార్ కేపీ ఏపీఎం శ్రీనివాసులు, సీసీ వెంకటరమణ , మండల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

చికిత్సకన్నా నివారణ ముఖ్యం
- డాక్టర్ ఎన్.వి. శ్రీకాంత్ బాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పశువుల్లో వ్యాధి చికిత్స కన్నా నివారణ ముఖ్యమని శ్రీ కాళహస్తి ప్రాంతీయ పశువుల ఆసుపత్రి సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్.వి. శ్రీకాంత్ బాబు అన్నారు. శ్రీకాళహస్తి,తొట్టంబేడు మండలాలకు సంబంధించిన రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న పశుసంవర్ధక శాఖ సహాయకులకు 29 మందికి మినీ రిఫ్రిజిరేటర్లను పంపిణీ చేశారు. వ్యాధి నిరోధక టీకాలను నాణ్యత ప్రమాణాలకను గుణంగా భద్రపరిచి, సకాలంలో పశువులకు వినియోగించి, అంటు వ్యాధులు రాకుండా కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగువ వీధి పశువైద్యాధికారి డాక్టర్ జి.రవీంద్ర వర్మ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ శివ శంకర వేణుగోపాల స్వామి ఆరాధన మహోత్సవ
గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అవధూత శ్రీ శివ శంకర వేణుగోపాల స్వామి వారి 46వ ఆరాధన మహోత్సవ గోడ పత్రికలను బుధవారం ఆవిష్కరించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుసంధానమైన భరద్వాజ తీర్థం (లోబావి) నందు గత 45 సంవత్సరముల ముందు సమాధి చెంది ఉన్న అవధూత శ్రీ శివ శంకర వేణుగోపాలస్వామి వారి 46వ ఆరాధన మహోత్సవాలు ఈనెల 19వ తేదిన జరుగనున్నది. ఈ సందర్భంగా ఆరాధన మహోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించి, భక్త బృందం మాట్లాడుతూ ఈ నెల 19వ తేది ఆదివారం (కార్తీక శుద్ధ సప్తమి) ఉదయం 9 గంటల నుండి పూజా కార్యక్రమం జరుగుతుందని, మధ్యాహ్నం 12 గంటలకు భక్తులందరికీ కార్తీక వనభోజనాలు, సాయంత్రం ఐదు గంటల నుండి భజన కార్యక్రమం జరుపబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమమునకు సంబంధించిన స్వామి వారి భక్తులు వారి సమాధి వద్ద గోడ పత్రికలను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమమునకు ప్రతి ఒక్కరూ విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని భక్త బృందం కోరింది.

మల్లంపల్లి రూప కర్మక్రియలకు హాజరైన పులివర్తి వినీల్

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని చిట్టత్తూరు కాళేపల్లి పంచాయతీ హరిజనవాడ గ్రామానికి చెందిన మల్లంపల్లి కర్మక్రియలకు చిత్తూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పులివర్తినాని కుమారుడు పులివర్తి వినీల్ నాయకులతో కలిసి కర్మక్రియలలో పాల్గొన్నారు అనంతరం మల్లంపల్లి రూప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు మీకు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి సీనియర్ నాయకులు చేకూరి జనార్దన్ చౌదరి, మాజీ వైస్ ఎంపిపి మధుసూదన్ రెడ్డి, బాదూరు కోటీశ్వరరెడ్డిమాదవయ్య , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారంటీ

విశాలాంధ్ర-కోట: చంద్రబాబు ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే భవిష్యత్తు కు గ్యారంటీ అని మాజీ శాసనసభ్యులు సునీల్ కుమార్ పేర్కొన్నారు. కోట మండలం కొత్తపట్నం గ్రామం నందు క్లస్టర్ ఇంచార్జ్ పాదర్తి కోటేశ్వర రెడ్డి ఆధ్వ ర్యంలో బుధవారం స్థానిక నాయకులు తిరు మూరు మురళి,చెంగల్ రావు,అనూక్ ఏర్పాటు చేసిన చంద్రబాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను, అందించి ప్రచారం చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూతూ ప్రభుత్వం చేస్తున్న రాక్షస,కక్ష పూరిత పాలనను వివ రించారు. అలాగే తెదేపా అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు % జలీల్ అహ్మద్, నాయకులు కోకొల్లు మధుయాదవ్,బాబు, ఎంపీటీసీ సభ్యులు షంసుద్దీన్,దారా సురేష్ ,యానాటి నారాయణ, బాబు,నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసి మహాసభలను జయప్రదం చేయండి

- సిహెచ్ శివకుమార్,శశి కుమార్‌ల పిలుపు

విశాలాంధ్ర – గూడూరు : నవంబర్ 26, 27 తేదీల్లో గూడూరు రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నియోజకవర్గ ఏఐటియూసీ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు శివ కుమార్, శశి కుమార్ తెలిపారు. బుధవారం గూడూరు సీపీఐ కార్యాల యంలో ఏఐటియూసీ నియోజకవర్గ ముఖ్య సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ 103 ఏళ్లు పూర్తి చేసుకుని 104వ సంవత్సరంలో అడుగుపెట్టిన ఏఐటియుసి స్వాతంత్ర పోరాటంలోనూబ్రిటిష్ కాలం నుండి పోరాడి అనేక కార్మిక చట్టాలను సాధించిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు పరచి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నానికి శ్రీకారం చుట్టిందన్నారు. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున గల్లీ నుండి ఢిల్లీ దాకా పెద్ద ఎత్తున పోరాటాలకు చేస్తోందన్నారు. ఏఐటీయూసి తిరుపతి జిల్లా గూడూరు నియో జకవర్గంలనూ అనేక కార్మిక పోరాటాలను సాగించిందన్నారు. ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ చట్టం కాపాడుకోవడం కోసం, సంక్షేమ ఫలాలను భవన నిర్మాణ కార్మికులకు అప్పజెప్పడం కోసం అలాగే ఆటో కార్మికులకు ఈ చలానాలు రద్దు చేయాలని, నూతన ట్రాన్స్ పోర్ట్ చట్టాన్ని రద్దు చేయాలని, హమాలీ కార్మికులకు, వీధి విక్రయిదారులకు, టాక్సీ ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమ చట్టం సాధన కోసం, వీధి విక్రయ దారులకు 2014 వీధి విక్రయదారుల చట్టం అమలు కోసం అందరికీ గుర్తింపు కార్డులకై స్థలాలు చూపెట్టడం కోసం స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్ లో కలపాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్ కు కనీసం పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని, గుర్తింపు కార్డ్స్ ఇవ్వాలని, యూనిఫామ్ ఇవ్వాలని, అసంఘ టితరంగా కార్మికులను సంఘటిత పరిచి ఉద్యమంలోకి తీసుకెళ్లడంలో భాగంగా తిరుపతి జిల్లా ప్రథమ మహాసభ కాళహస్తిలో డిసెంబర్ 17, 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాట కార్యక్ర మాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నవంబర్ 26వ తేదీన గూడూరు పట్టణంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో గూడూరు నియోజకవర్గ ఏఐటియుసి మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు గూడూరు నియోజకవర్గంలో ఉన్న కార్మిక వర్గం కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ చంద్రయ్య, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్, కృష్ణ ప్రసన్న, పెంచలమ్మ, నారాయణ, ఉమా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర – గూడూరు: ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ అధికారులు ఈ నెల 20న నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. బుధవారం గూడూరులోని సొసైటీలో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో స్కిల్ డెవలప్మెంట్ అధికారులతో కలిసి జాబ్ మేళా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు ఎస్కెఆర్ ప్రభుత్వ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ అధికారుల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన 19 కంపెనీలతో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వృద్ధులకు సేవ బాధ్యతగా భావిస్తాం: ఇన్నర్ వీల్ క్లబ్

విశాలాంధ్ర – గూడూరు : వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వారికి సేవా కార్యక్ర మాలు నిర్వహించడం బాధ్యతగా భావిస్తున్నామని ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు స్నేహలత రెడ్డి తెలిపారు. గూడూరు పట్టణానికి చెందిన భవాని స్టోర్స్ యజమాని కోటేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు సహకారంతో ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వ ర్యంలో పట్టణంలోని వృద్ధాశ్రమంలో నిరాశ్రయులకు దుస్తులు పంపిణీ, అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు స్నేహలత రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని అందుకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

గోపాలన్న హయాంలోనే శ్రీకాళహస్తి అభివృద్ధి :బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలోనే శ్రీకా ళహస్తి ఎంతో అభివృద్ధి చెందిందని తెలుగుదేశం పార్టీ శ్రీకాళ హస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధి లోని 14వ వార్డులో బుధవారం పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, వార్డు ఇంచార్జి రేణుకమ్మ , యూనిట్ ఇంచార్జి కిట్టు, గుర్రప్ప శెట్టి, అశోక్, నాగేశ్వరావు, విగ్నేష్, ప్రకాష్, లక్కు, బాజీ ఆధ్వర్యంలో 'ఇంటి ంటికి మీ బొజ్జల' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల రిషితారెడ్డి హాజరయ్యారు. స్థానికులు ఆమెకు ఘనంగా స్వాగ తం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో అన్యాయాలు, అక్రమాలు, దౌం ర్జన్యాలు తప్ప అభివృద్ధి ఏమాత్రం లేదన్నారు. తన మామ బొజ్జల గోపా లకృష్ణారెడ్డి హయాంలో శ్రీకాళహస్తిని కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశారన్నారు. అలాంటి అభివృద్ధి కావాలంటే వచ్చే ఎన్నికల్లో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మిస్సల్ రవి, కంఠా రమేష్, కాసరం రమేష్, ముని రాజానాయుడు, హేమంత్,విక్కీ,ఖాదర్,అస్మత్,గోవిందు,గోపీనాథ్,సుబ ్రయ్య, దిలీప్, సుధాకర్ రెడ్డి, సుజిత్, భాస్కర్, వెంకటేష్ చౌదరి, అశ్వ ర్థామ, మురళి, అశోక్ జెట్టి, రామకృష్ణ, సురేష్, కృష్ణమ నాయుడు, జిలానీ, మీర్జా, మునిరాజా యాదవ్, డీవీ నారా యణ, వజ్రం కిషోర్, యస్వంత్, భాస్కర్ గౌడ్, సురేష్, వెంకట రత్నం నా యుడు, బత్తయ్య, వివేక్, ఆరిఫ్, జయప్ర కాశ్ రెడ్డి, హరి జెట్టి, కరీం, రామచంద్రయ్య, లక్ష్మణ్, బషీర్, సాయి నాయుడు, ఉమేష్, బుజ్జి, ప్రతాప్‌రెడ్డి,యంయన్ రెడ్డి, ముజీబ్, బాలాజీ రెడ్డి, మల్లీశ్వరి, సుమతి, అనిత, సుప్రజ ,పద్మ, తులసి, చంద్రమ్మ, ద్రాక్షాయణి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికిరూ. 25కోట్లు :ఎమ్మెల్యే

విశాలాంధ్ర – గూడూరు : గత 12 ఏళ్లుగా నిలిచిపోయిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 25 కోట్ల రూపాయల అదనపు నిధులు మంజూరు చేశారని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు తెలి పారు. పట్టణంలోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను, రాణి పేటలోని నాయి దుకాలపై చేస్తున్న పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి సంబంధించి నాయుడు కాలువపై కల్వర్టుల నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో కల్వర్టుల నిర్మాణ పనులు ప్రారంభిం చామ న్నారు. అదేవి ధంగా విద్యుత్ స్తంభాలను కూడా ప్రస్తుతం ఉన్న వాటిని తొలగించి వేరే ప్రాంతంలోకి జరపాల్సి ఉందన్నారు. ఆ పను లు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా ఆర్ఓబీ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు.

ధ్వజస్తంభంపై ఆకాశ దీపం

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ భువనేశ్వరి దేవి సమేత మూలస్థానేశ్వర స్వామి దేవస్థానం శివా లయంలో బుధవారం కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజ స్తంభంపై ఆకాశదీ పాన్ని ఎగురవేశారు. 30 రోజుల పాటు ప్రతిరోజు ఆకాశదీపాన్ని వెలిగించనున్నారు. భక్తులు భక్తిశ్ర ద్ధలతో దీపాలను వెలిగించి స్వామి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వైసీపీ ప్రభుత్వంలో అక్రమ కేసులు అధికం

విశాలాంధ్ర – గూడూరు : గత టిడిపి ప్రభుత్వం నేటి వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని, అక్రమ కేసు లు అరెస్టులు ఎక్కువైపోయాయని గూడూరు నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. బుధవారం గూడూరు పట్టణంలోని 13వ వార్డు లో టిడిపి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వ ర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ ఇది బాబు షూరిటీ కార్యక్రమం నిర్వహి ంచారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎవరైనా ఎదిరించి మాట్లాడితే వారిపై అక్రమ కేసులు పెట్టడం, అరెస్టులు చేయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా త్వరలో మేనిఫెస్టో విడుదల చేస్తారని తెలిపారు. ఈ నెల 16వ తేదీ గూడూరులో టిడిపి, జనసేన నాయకుల ఆత్మీయ సమా వేశం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నా యకులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, రవీందర్ రెడ్డి, శివకు మార్, ఇజ్రాయిల్, నరసింహులు నాయుడు, రహీం, నాజరుద్దీన్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో కురుగొండ్ల

విశాలాంధ్ర – వెంకటగిరి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ.నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు... టిడిపి వెంకటగిరి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 6 గంటలకు వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డ్ రైల్వే స్టేషన్, కాలనీలో జరిగిన "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమంలో టిడిపి వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు కురుగొండ్ల రామకృష్ణ మరియు టిడిపి నాయకులకు 8 వ వార్డు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భ ంగా శ్రీ.కురుగొండ్ల రామకృష్ణ స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి రైల్వే స్టేషన్ మరియు కాలనీలో ఇంటింటికి వెళ్లి "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారె ంటీ" బాండ్ రూపంలో ప్రజలకు అందజేస్తూ...జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను... రాబోయే 2024 శాసనసభ ఎన్నికలలో చంద్ర బాబు అధికారంలోకి వస్తే... చేయబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ.కురుగొండ్ల రామకృష్ణ తో పాటు... టిడిపి వెంకటగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్, క్లస్టర్ ఇంచార్జీలు పులుకొల్లు రాజేశ్వరరావు, తాండవ చంద్రారెడ్డి, యూనిట్ ఇన్చార్జీలు ప్రసాద్ చిట్టేపు వెంకటాచలపతి, కొల్లాపూరి సుధాకర్, వెంకటగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చెంగల్ రావు, ఉపాధ్యక్షులు మోమిడి నరసింహులు సైదాపురం నాయకులు కాపా శ్రీనివాసులు, బాలా య పల్లి ఎస్సీ సెల్ నాయకులు శ్రీనివాసులు 8 వ వార్డ్ ఇంచార్జ్ మంద వెంకట రమణ, బూత్ ఇంచార్జి ఆర్.వెంకటేష్, 9వ వార్డు ఇంచార్జి దొడ్డి భాస్కర్ రెడ్డి,11వ వార్డు ఇంచార్జి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఘనంగా వారోత్సవాలు

విశాలాంధ్ర– పుత్తూరు టౌన్ : పుత్తూరులోని గ్రంథాలయంలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములలో భాగంగా పుస్తకం ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది పుత్తూరు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పోటీ పరీక్షలు సంబంధించిన పుస్తకములు బాల సాహిత్యం సైన్స్ మదర్స్ విజ్ఞాన సంబంధించిన పుస్తకములు భారత భాగ్యవత రామాయణది పూర్వములు దేశ నాయకులు జీవిత చరిత్రలు దేశ చరిత్రలో నవలు సాహితీ సంబంధింత పుస్తకము అన్నిటిని ప్రదర్శనలు ఉంచడం జరిగింది ఈ పుస్తకం ప్రదర్శనలను జిల్లా గ్రంథాలయంలో సంస్థ చైర్మన్ శ్రీమతి నైనారు మధు బాల రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా పుస్తకాలను ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని జీవితంలో ప్రతి విద్యార్థి రాణించాలని అన్నారు. గ్రంథాలయ పఠనంతో భవిష్యత్తును ఏర్పరుచుకోవాలని అన్నారు. అనంతరం పిల్లలకు, పాఠకులకు చాక్లెట్లు పంచి జవహర్ లాల్ నెహ్రూను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మీనా కుమారి, సిబ్బంది సుజాత, విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. చాచా వేడుకలను పుత్తూరు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని జీవితంలో ప్రతి విద్యార్థి రాణించాలని అన్నారు. గ్రంథాలయ పఠనంతో భవిష్యత్తును ఏర్పరుచుకోవాలని అన్నారు. అనంతరం పిల్లలకు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మీనా కుమారి, సిబ్బంది సుజాత విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

మరణించిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరపాలక సంస్థలో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన అవుట్సోర్సింగ్ కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెక్కులను జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, మేయర్ ఎస్. అముద, కమిషనర్ డా. జె అరుణ పంపిణీ చేశారు. నగర పాలక సంస్థలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం పరిధిలో అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తూ వి.మురుగన్, పి.కోదండన్, టి.రామూర్తి, జి.మునెమ్మ లు వివిధ కారణాలతో మరణించారు. వీరి కుటుంబాలకు అండగా నిలవడం కోసం నగరపాలక సంస్థ ద్వారా ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా మంజూరు చేశారు. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కులను బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేసీ, మేయర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్. చంద్రశేఖర్, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా. లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి : డీఆర్ఓ రాజశేఖర్

విశాలాంధ్ర -చిత్తూరు: అర్హత ఉన్న ఓటర్ల నమోదు ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,సున్నా డోర్ నెంబర్ కానీ ఒకే ఇంట్లో పదిమందికి పైగా ఉన్న ఓటర్ల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజశేఖర్ తెలిపారు. బుధవారం డిఆర్వో చాంబర్ లో డి ఆర్ ఓ అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడు తూ ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ పూర్తి అయిందని, ఇందులో తిరస్కరించబడిన ఈవీఎం లను సంబంధిత కంపెనీకి తరలించడం జరుగుతుందన్నారు. సున్నా డోర్ నెంబర్ కలవారు లేదా 10 ఓటర్లకు పైగా ఒకే డోర్ నెంబర్లు ఉన్నట్లయితే అత్యంత జాగ్రత్తతో పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ఓటర్ల నమోదు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ విధంగా అందరూ సహకరించాలని అన్నారు. మరణించిన వారు ఓటర్లు ఎవరైనా ఉంటే తప్పనిసరిగా క్లెయిమ్ లను సమర్పించాలని మరణించిన వారి కుటుంబ సభ్యులు లేదా సమీపంలో ఉన్నవారు కూడా క్లెయిమ్ చేస్తే వెంటనే వారు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడతారని అన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది అత్యంత పారదర్శక నిర్వహించేందుకు పరిశీలన కార్యక్రమం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ తో పాటు బీఎస్పీ పార్టీ నుంచి భాస్కర్, కాంగ్రెస్ నుంచి పరదేశి, వైయస్సార్సీపి నుంచి ఉదయ్ కుమార్, టిడిపి నుంచి మనోహర్లు పాల్గొన్నారు.

ఘనంగా గిరిజన స్వాభిమాన ఉత్సవాలు

విశాలాంధ్ర - రామకుప్పం : గిరిజన సంక్షేమ స్వాభిమాన ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ఆవరణలో బుధవారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజన స్వాభిమాన ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసులు (వాసు) మరియు చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప జిల్లా సంక్షేమ సాధికారత అధికారి ఎస్ మూర్తి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం తో పాటు వారి అభివృద్ధి కొరకు బ్రిటిష్ వారిపై అహర్నిశలు పోరాడిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను మరవలేనివని వారి కృషి వల్లే నేడు గిరిజన గ్రామాల్లో మనమంతా కలిసి ఉన్నామని పేర్కొన్నారు.గిరిజనులు ఏదైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు అదేవిధంగా పాఠశాల బాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ముగ్దులైన జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు బాల బాలికల కు అభినందించి పది వేల రూపాయల నగదును అందజేశారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళి, మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ రమేష్, మండల వైసీపీ అధ్యక్షులు బాబురెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పీటీసీ నితిన్, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, ఆరేళ్ల జయప్ప, మోహన్ నాయక్, రాజగోపాల్, మరియు ఎంపీటీసీలు సర్పంచులు గిరిజన ప్రజాప్రతినిధులు పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్రాభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నతోనే సాధ్యమని మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆళత్తూరు సచివాలయం వద్ద సర్పంచ్ పుష్పాంజలి, జేసీఎస్ కన్వీనర్ పురందర్ ఆధ్వర్యంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను అందించి రాష్ట్రాభివృద్ధి చేసిన జగనన్నకు మరో సారి పట్టం కట్టాలని కోరారు. ప్రతి ఇంటికీ లక్ష నుంచి రూ.5 లక్షల వరకు లబ్ది చేకూర్చిన జగనన్నకు ప్రతి ఒక్కరూ రుణమడి ఉండాలని తెలిపారు. అనంతరం జేసీఎస్ మండల కన్వీనర్ పురందర్ ఆధ్వర్యంలో డిస్ప్లేను ఆవిష్కరించి గడప గడపకు వెళ్లి సంక్షేమ సారథి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళీ, ఈవోఆర్డి లక్ష్మీపతి, నాయకులు సర్వేశ్వర్,చందురాజు,శ్రీనివాసులు నాయుడు, మునేంద్ర పలువురు పాల్గొన్నారు.

వెంగంవారిపల్లెలో హ్యాండ్ వాషింగ్ డే

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లె వైద్యాధికారి ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా వెంగం వారి పల్లి స్కూల్లో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి ఆరోగ్య విద్య బోధించారు. పరిసరాల పరిశుభ్రత జ్వరాల నివారణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, టీచర్లు ఏఎన్ఎం సుజాత ఆశాభూషణ మ్మ పాల్గొన్నారు.

యువ న్యాయమూర్తి వినోద్‌కు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తికి చెందిన యువ న్యాయమూర్తి పాల మంగళం వినోద్‌ను బుధవారం ఎంజీఎం గ్రూప్స్ ఛైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు సన్మానించారు. శ్రీకాళహస్తి పట్టణం గాంధ్లవీధికి చెందిన పాలమంగళం రవి, గళం నీల దంపతుల మూడవ కుమారుడు పాలమంగళం వినోద్ ఇటీవల న్యాయమూర్తిగా ఎంపికైన సంగతి తెలిసిందే. దీపావళి పండుగకు ఆయన ఇంటికి రావడంతో గుడ్లూరు మల్లికార్జున నాయుడు వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను, న్యాయమూర్తి వినోద్ ని శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు. 26 ఏళ్ల వయసుకే జడ్జిగా నియమింపబడిన పాలమంగళం వినోద్ అత్యున్నత స్థాయి న్యాయమూర్తిగా ఎదగాలని ఆయన కోరుకున్నారు. కాగా న్యాయమూర్తి వినోద్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎంజీఎం సంస్థలకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఎంజీఎం హాస్పిటల్ భవనానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ భవన్ పేరు పెట్టడం చాలా గొప్పదని గుర్తు చేశారు. గుడ్లూరు మల్లికార్జున నాయుడు తమ ఇంటికి వచ్చి ప్రోత్సహించడం ఎంతో సంతోషకరమని కృతజ్ఞతలు తెలియజేశారు.

అమ్మవారికి టీటీడీ మహిళా ఉద్యోగుల సారె

విశాలాంధ్ర -తిరుపతి : తిరుచానూరులో జరుగుతున్న వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం టీటీడీ మహిళా ఉద్యోగులతో కలిసి జేఈఓ సదా భార్గవి శ్రీ పద్మావతి అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పించారు.సందర్భంగా జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ, ప్రతి ఏడాది అమ్మవారి బ్రహ్మోత్సవాలలో టీటీడీ మహిళా ఉద్యోగులు సారె అందించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ఉద్యోగులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉన్నతాధికారుల సతీమణులతో పాటు, ఆలయ సూపరింటెండెంట్ వాణి, టీటీడీ మహిళా ఉద్యోగుల ప్రతినిధి హేమలత, ఇతర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

జగనన్న పాలనతోనే రాష్ట్రం సురక్షితం :ఎం.బి. కుమార్ రాజా

విశాలాంధ్ర -బంగారుపాళ్యం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్సీపి తోనే రాష్ట్రం సురక్షితంగా ఉంటుందని రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎం.బీ కుమార్ రాజా అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బంగారుపాళ్యం 2 సచివాలయంలో రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఇచ్చిన హామీలను సింహభాగం నెరవేర్చిన ఘనత జగన్ కే చెల్లిందన్నారు. ఇదివరకటి మునుపు పేదలు నిరక్షరాస్యులు సర్టిఫికెట్ల కొరకు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసేవారని కానీ ఇప్పుడు ఆ సమస్య లేదన్నారు. కోరిన సర్టిఫికెట్లను వెనువెంటనే మంజూరు చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో రకమైన సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. వాలంటీర్లు, గృహ సారథులు కలసికట్టుగా గ్రామాల్లో పర్యటించి నిరక్షరాస్యులకు వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచ్ ఉమాదేవి, ఎంపీటీసీ ఉషారాణి, కో ఆప్షన్ మెంబర్ అన్ను, ఉప సర్పంచ్ కామరాజు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్ కుమార్ రెడ్డి , ఈఓపిఆర్డీ దుర్గాప్రసాద్, కార్యదర్శి శంకరయ్య , నాయకులు ఎం.బీ కృష్ణమూర్తి, సర్దార్, సుబ్రహ్మణ్యం, జగదీష్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఆర్కేస్సార్ విద్యార్థులు

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర స్థాయి పోటీలకు ఆర్కేఎస్సార్ విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తూ హెచ్ఎం మాట్లాడుతూ ఈ నెల 9,10వ తేదీల్లో విశాఖపట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-14 విభాగంలో వాలీబాల్, హ్యాండ్బాల్ పోటీల్లో 9వ తరగతి చదువుతున్న నిఖిల్ఆర్య, జశ్వంత్ లు క్రీడల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి ప్రసంశా పత్రాన్ని అందుకున్నారు. వీరు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ ఉపాధ్యాయులు ఉమాశంకర్, మాధవరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు మాండవ్య పలువురు పాల్గొన్నారు.

పుంగనూరు మహిళా మణులకు అవార్డులు

విశాలాంధ్ర - పుంగనూరు: మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి 92వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాదు అభిలాష హెల్పింగ్ హాండ్స్ సంస్థ వారు వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని ఎంపిక చేసి అవార్డులు ప్రధానం చేశారు . పుంగనూరుకు చెందినటువంటి కే.గాయత్రీ దేవి చౌడేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. సాహిత్యం, సమాజసేవకు గాను 2023 మహానటి సావిత్రి అవార్డును అందుకున్నారు. అలాగే పుంగనూరుకు చెందినటువంటి ఎస్ ప్రవంతి కళలు, సాహిత్య రంగంలో 2023 మహానటి సావిత్రి అవార్డుకు ఎంపికయ్యారు.గాయని, రచయిత్రి అయినటువంటి ప్రవంతి గారిని మహానటి సావిత్రి అవార్డును ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. తిరుపతి ఆఫీసర్స్ క్లబ్ వేదికగా ఈ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత మృతి

విశాలాంధ్ర - చిత్తూరు : వి.కోట మండల పరిధిలోని నాయకనేరి సమీపంలో ఆంధ్ర - తమిళనాడు సరిహద్దులో వి. కోట - గుడి యాత్తం జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత పులి మృతిచెందింది. జాతీయ రహదారి పక్కన చిరుత పులి మృతదేహం గుర్తించిన స్థానికులు అటవీశాఖ అధికారులకు తెలిపారు. దీంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది చిరుత మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. బుధవారం జిల్లా అటవీశాఖ అధికారి చైతన్య కుమార్, పలమనేరు రేంజ్ అధికారి శివన్నలు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. స్థానిక డిఆర్వోను వివరణ కోరగా సుమారు మూడు నుండి ఐదు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడ చిరుత పులిని ఇదే రహదారిపై తమిళనాడు రాష్ట్ర పరిధిలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడ చిరుత మరణించిందని దానిని ఆంధ్ర ప్రాంతంలో పడేసినట్లు తెలిపారు. అటవీ శాఖ అధికారులు బుధవారం సాయంత్రం చనిపోయిన చిరుతపులికి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం అక్కడే చిరుతమృతదేహాన్ని కాల్చివేశారు. చిత్తూరు జిల్లా వి కోట మండలం నాయకనేరి అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం చిరుత పులి మృతి..సోమవారం అర్ధరాత్రి 11.30 గంటల ప్రాంతంలో అటవీ మార్గంలోని ఆంజనేయస్వామి ఆలయం దాటక మలుపులో వాహనం ఢీకొని చిరుతపులి రోడ్డు మధ్యన పడి ఉంది. అటుగా వెళ్లిన వాహన దారులు చిరుత మృతి చెంది పడి ఉండటాన్ని గుర్తించి అటవీ శాఖకు సమాచారం ఇచ్చారు. పలమనేరు అటవీ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మృతి చెందిన చిరుతపులిని పోస్టుమార్టం చేసేందుకు తరలించారు. గతంలోనూ .. జవునిపల్లి.. మావత్తూరు ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు తెలిపిన అటవీశాఖ సరైన చర్యలు చేపట్టకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ప్రజలు భావిస్తున్నారు.మృతి చెందిన చిరుతకు పదేళ్ల వయసు ఉంటుందని ఆడ చిరుతగా గుర్తించారు. ఇంత వయసు ఉన్న చిరుత ఒంటరిగా ఉండే అవకాశం ఉండదని తోడుగా మరో చిరుత ఉండే అవకాశం ఉంటుందని అడవి శాఖ వారు భావిస్తున్నారు.

దళితవాడ నుంచి స్మశాన వాటికకు పోవు దారి భూ ఆక్రమణ.!

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెంమండల పరిధిలోని చిలమత్తూరు గ్రామపంచాయతీలో గల దక్షిణ హరిజనవాడ గ్రామం నుండి స్మశాన వాటికకు పోవు దారి భూ ఆక్రమణ చిలమత్తూరు దక్షిణ హరిజనవాడ గల గ్రామ నత్తం కు చెందిన సుమారు ఒక్క ఎకరం భూమి ని గ్రామంలోని కొందరు ఆక్రమించి సమీప అటవీ ప్రాంతం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని తోలి చదును చేయడం జరిగింది. ఈ విషయంపై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు స్పందించిన స్థానిక సర్పంచ్ శ్రీమతి ప్రవీణా కిషోర్ ఈ విషయమును తాసిల్దార్ గౌరీ శంకర్ రావ్ దృష్టికి అర్జీ రూపంలో తీసుకెళ్లడం జరిగింది.తక్షణమే స్పందించి తాసిల్దార్ గౌరీ శంకర్ రావు ఆర్.ఐ మరియు వీఆర్ఏని వెంటబెట్టుకొని చిలమత్తూరు గ్రామం కు వచ్చి సంబంధిత ప్రదేశంలో ఫీల్డ్ విజిట్ చేయడం చేశారు.తప్పకుండా గ్రామ నత్తం భూములను అన్యాక్రాంతం కాకుండా ప్రవేట్ వ్యక్తుల భారీ నుండి కాపాడుతామని ఆయన సర్పంచు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా వీఆర్వో,ఆర్ఐ లకు గవర్నమెంట్ హెచ్చరిక బోర్డ్ పెట్టవలసిందిగా ఆయన చెప్పారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి టీడీపీ పరామర్శ

విశాలాంధ్ర - బంగారుపాళ్యం : మండలంలోని తగ్గు వారి పల్లి మాజీ సర్పంచ్ అమరావతి కుమారుడు మోనిష్ ఇటీవల ప్రమాదవ శాత్తు చిన్న వయసులో మరణించారు. బుధవారం ఆమె కుమారుడి కర్మ క్రియలకు హాజరైన టీడీపీ నాయకులు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆమెను ఓదార్చి ఆమె కుటుంబానికి ధైర్యం చెప్పారు. మనం నిబ్బరంగా ఉండాలని పార్టీ మీకు అండగా ఉంటుందని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తెలుగు మహిళా అధ్య క్షురాలు కార్జాల అరుణ, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, బంగారుపాళ్యం మండలం మహిళా అధ్యక్షురాలు రాధిక పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్త మృతి.. జెడ్పీ చైర్మన్,ఎంఎల్సీ నివాళి

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని బందార్ల పల్లి పంచాయతీ పాముగాని పల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త చెంగల్రాయరెడ్డి అనారోగ్య కారణాలతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ మరియు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు (వాసు) లు మృత దేహానికి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు బాబురెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, కుప్పం రెస్కో చైర్మన్ సంధిల్ కుమార్, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పీటీసీ నితిన్, స్థానిక సర్పంచ్ రాజగోపాల్, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, కేశవరెడ్డి, తజమ్ముల్, ఏజాజ్, కుందనందన్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సోమలలో డిఎస్పి ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - సోమల: సోమల మండలపోలీస్ స్టేషన్ ను పలమనేరు డి.ఎస్.పి.ఎన్.సుధాకర్ రెడ్డి పై అధికారులు ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహించారు. ఆయన పోలీస్ స్టేషన్ లో రికార్డ్ తనిఖీ చేసారు.ఈ తనిఖీ లో భాగంగా సిబ్బంది కి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కృష్ణారెడ్డి ,స్థానిక ఎస్.ఐ.సివెంకట నరసింహులు సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకనపర్తిలో తాగునీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పెద్ద కనపర్తి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం పెద్దకనపర్తి సచివాలయంలో కార్యదర్శి మాధురిని కలిసి సమస్యను వివరించారు. ఏడు రోజులుగా పెద్దకనపర్తి గ్రామంలో తాగునీరు అందించే బోరు మరమ్మతులకు గురైందన్నారు. తాగునీరు లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రెండు రోజుల్లో నీరు అందించకుంటే తన సొంత ఖర్చుతో అయినా బోరుకు మరమ్మతులు చేసి పెద్ద కనపర్తి గ్రామ ప్రజలకు త్రాగునీరు అందిస్తానన్నారు. దీంతో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని కార్యదర్శి మాధురి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనంపాటి చలపతి, సుబ్బయ్య, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధుబాబు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధుబాబు బుధవారం కార్వేటినగరంలోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలు,భారత రామాయణ,ఏపీ.ఎస్.సి వైద్య ఆరోగ్య చిన్న పుస్తకాల గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్ , నవలలు మొదలుకు పుస్తకాలను ప్రదర్శించబడినవి. పర్వేట్ నగరంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ వరసవాలు ఎలా జరుగుతుందని, అలాగే విద్యార్థులు ఎంతమంది లేబర్ కి రెగ్యులర్గా వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఎంతమంది మెంబర్షిప్ తీసుకుని, ఎంతమంది పుస్తకాలు ఇంటికి తీసుకుని వెళ్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు మెంబర్షిప్ తీసుకొని రెగ్యులర్గా విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి చదవడం అలవర్చుకోవాలని గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈయన వెంట గ్రంథాలయ అధికారి శంకర్ బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

రజకుల ఆత్మగౌరవ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గుంటూరులో ఈ నెల 26వ తేదీ నిర్వహించనున్న రజకుల ఆత్మగౌరవ మహాసభను జయప్రదం చేయాలని ఏపీ రజక కుల వృత్తుల సమాఖ్య శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు సంజాకుల మురళీకృష్ణ కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పెండ్లిమండపం వద్ద బుధవారం మహాసభ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు సంజాకుల మురళీకృష్ణ, రాచేటి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రజక వృత్తిని నిర్వహించుకుని రజకులు 17 రాష్ట్రాలలో ఎస్సీలుగా ఉన్నారని... ఒక్క దక్షిణ భారతదేశంలో బీసీలుగా పరిగణిస్తూ కుల వివక్షతకు గురవుతున్నారన్నారు. రజకులపై దాడులు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రజకులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు రజకులను ఒక ఓటు బ్యాంకు గా మాత్రమే పరిగణిస్తున్నాయి తప్ప, వారి హక్కులను నెరవేర్చడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు జయశ్యామ్, డి.మురళి, వీరాస్వామి, ముని కుమార్, సి.బాబు, లోకేష్, వెంకటేష్, గంగయ్య, శ్రీనివాసరావు, మునస్వామి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పలమనేరు : డిసెంబర్ 9న జరుగు లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి కృషి చేయాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి పగడాల శ్రీనివాసరావు, కోరారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు పలమనేరు బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం న్యాయమూర్తి పగడాల శ్రీనివాసరావు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ జాతీయ లోక్ అదాలత్ నందు క్రిమినల్ మరియు సివిల్ ,బ్యాంకు ,టెలిఫోన్ , పెండింగ్ మరియు ప్రీ లిటిగేషన్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించే దానికి తమ వంతు దోహదపడాలని న్యాయవాదులను కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న సివిల్ కేసుల, క్రిమినల్ కేసులను మీ యొక్క కక్షిదారులను రాజీ మార్గంలో ఒప్పించి డిసెంబర్ 9న జరుగు జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, ఏజిపి మోహన్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు పరమశివప్ప, భాస్కర్ ,మహేశ్వరి ,రెడ్డప్ప,తదితరులు పాల్గొన్నారు.

ఎర్రాతివారిపల్లెలో వైఎపి నీడ్ జగన్ కార్యక్రమం

విశాలాంధ్ర -సదుం : పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం యర్రాతి వారిపల్లె సచివాలయ పరిధిలో జగన్ కార్యక్రమం లాంచనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో సదుం మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, జేసీఎస్ సదుం మండల ఇంచార్జి ప్రకాష్ రెడ్డి, సదుం ఎంపీపీ ఎల్లప్ప, యర్రాతివారి పల్లె సర్పంచ్ కళావతి, తాటి గుంట పాలెం సర్పంచ్ ఎల్లప్ప, బోయకొండ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ సురేంద్ర రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్లు ధనశేఖర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, గిరి రెడ్డి, దేవేంద్ర రెడ్డి, నాయకులు రామకృష్ణ రెడ్డి, వసంత రెడ్డి, గృహసారథులు పాల్గొన్నారు.

చిన్న వీధుల్లోనూ ట్రాఫిక్ అంతరాయం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులో ప్రధాన రహదారుల్లో మాత్రమే ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఎదురయ్యేది. ముఖ్యంగా పట్టణంలోని హాస్పిటల్ రోడ్డు, రైల్వే అండర్ బ్రిడ్జి - 1, బజారు వీధులలో నిత్యం ట్రాఫిక్ అంతరాయంతో వాహనచోదకులు అవస్థలు పడేవారు. పెరిగిన జనాభా, వాహనాలతో బొడ్డుచౌక్ సెంటర్లోనూ ట్రాఫిక్ సమస్య మొదలైంది. బుధవారం మధ్యాహ్నం రాకపోకలు కొద్దిసేపు స్థంభించాయి. పోలీసు అధికారులు ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉంది.

సర్వభూపాల వాహనంపై
ఉట్టి కృష్ణుడి అలంకారంలో సిరులతల్లి

విశాలాంధ్ర -తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన బుధవారం ఉదయం అమ్మవారు సర్వభూపాల వాహనంపై ఉట్టి కృష్ణుడి అలంకారంలో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు.శ్రీవారి హృదయపీఠంపై నిలిచి లోకాన్ని కటాక్షిస్తున్న అలమేలుమంగ. సర్వభూపాలురు వాహనస్థానీయులై అమ్మవారిని సేవించి తరిస్తున్నారు. ఇందులో అష్టదిక్పాలకులు ఉన్నారు. వీరంతా నేడు జగదేకవీరుడైన శ్రీవారి అర్ధాంగిని సేవించి తరిస్తున్నారు.మధ్యాహ్నం 12 నుండి 2 గంటల వరకు శ్రీ కృష్ణ స్వామి ముఖ మండపంలో అమ్మవారికి స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. సాయంత్రం 4.20 నుండి 5.20 గంటల వరకు అమ్మవారు స్వర్ణరథంపై విహరిస్తూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు గరుడ వాహనంపై భక్తులను కటాక్షించనున్నారు.వాహనసేవల్లో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, విఎస్వో బాలి రెడ్డి, ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పాదాల ఊరేగింపు

విశాలాంధ్ర -తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన బుధవారం రాత్రి గరుడసేవను పురస్కరించుకుని ఉదయం శ్రీవారి పాదాల ఊరేగి పు వైభవంగా జరిగింది.తిరుమల శ్రీవారి ఆలయం నుండి స్వామివారి స్వర్ణపాదాలను మొదట తిరుచానూరులోని పసుపు మండపం వద్దకు తీసుకువచ్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయంలోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్ర హ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, విజివో బాలి రెడ్డి, ఆలయ అర్చకులు బాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.

అండర్ 17 రాష్ట్రస్థాయి
ఖోఖో పోటీలకు టేకుమంద విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: మండలంలోని టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 17 విభా గంలో చిత్తూరు జిల్లా తరపున రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ తెలి పారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు నిఖిత హస్మిత ఎంపికయ్యారని వీరు ఈ నెల 16, 17 ,18 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లాలో కాకినాడ జరుగుతున్నటువంటి 67వ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు ఎంపిక అవ్వడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు అమర్నాథ్ సర్పంచ్ రత్నయ్య గ్రామస్తులు క్రీడాకారులని అభినందించారు.

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సమస్యల పరిష్కారం: జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు పాజిటివ్ థిం కింగ్ కలిగి ఉండాలని, ప్రభు త్వం ఏ ఉద్దేశంతో "జగనన్నకు చెబుదాం" కార్యక్ర మాన్ని క్షేత్రస్థాయిలో నిర్వహించాలని తలపెట్టిందో ఆ ఉద్దేశం నెరవేర్చేలా, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివా సులు తెలిపారు.బుధవారం చిత్తూరు నగర పాలక కార్యా లయంలో జగన న్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిం చి ప్రజల నుంచి వినతుల స్వీకరించారు . ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ అముద, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వారంలో రెండు రోజులు క్షేత్రస్థా యిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వ హి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వచ్చే వినతులను సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు పరిష్కరించిన వినతులపై శాఖాధిపతులు తప్పనిసరిగా పరిశీలించి, నిబంధనల మేరకు సమస్య పరిష్కరం చారో లేదో చూడాలన్నారు. ప్రజా సమస్యలను చిన్న కారణాలతో రిజెక్ట్ చేయవద్దని, వాటిని పరిష్కరించేందుకు వీలైన మార్గాలను అర్జీదారులకు తెలియ చెప్పాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు విధిగా తమ పరిధి, లోని వినతులను క్షుణ్ణంగా పరిశీ లించి పరిష్కరిం చాల న్నారు. పరిష్కరించలేని వాటికి సంబంధించి సరైన కార ణాలను తప్ప కుండా చెప్పాల న్నారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పరిష్క రిం చిన అర్జీలపై రెండు వారాల తర్వాత సమీక్ష సమావేశం నిర్వహిస్తామ న్నారు. నగర కమిషనర్ అరుణ మాట్లా డుతూప్రజా సమస్యల పరిష్కా రానికి వీలుగా క్షేత్ర స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజల నుంచి వచ్చే వినతులను క్షేత్రస్థా యిలో విచారించి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈకా ర్యక్రమంలోహౌసింగ్,డి ఆర్ డి ఎ,మెప్మా పిడి లు పద్మనాభం ,తులసి, రాధమ్మ,ఆర్ డి ఓ చెన్నయ్య,డి సి హెచ్ ఎస్ డా.ప్రభావతి దేవి,జిల్లావ్యవ సాయ, ఉద్యాన,పశు సంవర్ధక, మత్య, సహకార శాఖల అధికారులు మురళీ కృష్ణ, మధుసూధన రెడ్డి, డా. ప్రభాకర్,రవి కుమార్,బ్రహ్మానంద రెడ్డి,ఏ పి ఎం ఐ పి పిడి రమణ రెడ్డి, సోషల్ వెల్ఫేర్,బిసి వెల్ఫేర్,మైనారిటీ వెల్ఫేర్ అధికారులు మరి యుఈడీ ఎస్ ఈ కార్పొరేషన్ అది కారులు రాజ్యలక్ష్మి, రబ్బానీ భాష, చిన్నారెడ్డి, నరసింహులు, డి ఎస్ ఓ శంకరన్,డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్ ఓంకార్,డి ఎల్ డి ఓ రవికుమార్ ,తహసీ ల్దార్ మురళీ మోహన్,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కంచి మఠంకు ఇచ్చిన పర్మిషన్ రద్దు చేయాలి

---- ఏఐఎస్ఎఫ్ ----

విశాలాంధ్ర -తిరుపతి : దక్షిణ భారత దేశంలో అగ్రగామి యూనివర్సిటీలో ఒకటిగా నిలిచిన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ స్థలాన్ని కంచి మఠానికి సర్వే నెంబర్ 588 లో 13:53 ఎకరాలు భూమిని పాలక మండలి నిర్ణయం లేకుండా, ఏకపక్షంగా పర్మిషన్ ఇవ్వడాన్ని ఖండిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ముందు మోకాళ్ళ మీద కూర్చుని నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ కార్యదర్శి సుందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీ ఉన్నత అధికారులు రాజకీయ నాయకుల కభంద హస్తాల్లో ఉండి విధులు నిర్వహిస్తున్నారు. యూనివర్సిటీలో చదివేటువంటి పెద విద్యార్థుల ప్రయోజనాలు వీరికి పట్టావు. విద్యార్థులకూ అభివృద్ధి మరియు యూనివర్సిటీ అభివృద్ధి కోసం పని చేస్తున్నము. అని మరొక వైపు యూనివర్సిటీ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చెస్తున్నారు. మొన్నటికిమొన్న మాస్టర్ ప్లాన్ పేరుతో యూనివర్శిటీలో మూడు రోడ్లు వేయడానికి అనుమతి ఇస్తే దాన్ని అన్ని విద్యార్థి సంఘాల అధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీ కరం చుడితే మాస్టర్ ప్లాన్ నిర్ణయాన్ని విరమించుకున్నారు. అది మరువక ముందే మళ్ళీ యూనివర్సిటీ స్థలాన్ని కంచి మఠానికి అనుమతి ఇవ్వటం జరిగింది. వైస్ ఛాన్సలర్ రాజా రెడ్డి గారికీ నిజంగా చిత్తశుద్ధి ఉంటే యూనివర్సిటీని అభి వృద్ధి చేయాలన్నది ఆయన ధ్యేయమే ఈ తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక తీసుకోవాలి లేదంటే ఆయన ఎస్వీ యూనివర్సిటీ చరిత్రలో ఒక చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని వారన్నారు. ఇప్పటికైనా కంచి మఠానికి ఇచ్చినటువంటి అనుమతిలను రద్దు చేయాలి. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వైస్ ఛాన్సలర్ రాజా రెడ్డి గారికి బుద్ధి చెప్పే తీరుతాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ సహాయ కార్యదర్శి రంజిత్, ఏఐఎస్ఎఫ్ తిరుపతి టౌన్ అధ్యక్షులు హరికృష్ణ, ఓం రాజు,దివాకర్, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థి
అభినందన సభ జయప్రదానికై పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి :సంకల్ప సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్. రాజా రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏ పీ జే అబ్దుల్ కలాం జరిపే ఉత్తమ విద్యార్థి అభినందన సభ జయప్రదం చేయాలని బుధవారం సాయంత్రం స్థానిక వరదరాజ నగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు సంకల్ప సేవా సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎన్. విశ్వనాధ రెడ్డి, కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ, అపుస్మా నాయకులు వెంకటరమణ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎం. ఎం. బి. జే భాస్కర్ రాజు, విశ్వ చందన్ రెడ్డి, ఓం ప్రకాష్ రెడ్డిలు పోస్టర్ ను ఆవిష్కరణ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి ఏ పీ జే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్తమ విద్యార్థి అభినందన సభ కార్యక్రమం ఈ నెల 19 న ఆదివారం ఉదయం 10 గం. లకు రాయలచెర్వు రోడ్డు లోని ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ ఆడిటోరియం లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల కు ఏ పీ జే అబ్దుల్ కలాం యొక్క ఆదర్శలను నేటి తరం విద్యార్థుల కు తెలిసేందుకు ఆయన జీవిత చరిత్ర పై గురువారం ఉదయం 10 గం. ల నుండి 12 గం. ల వరకు బాలాజీ కాలనీ లోని శ్రీ పద్మావతి బాలికల హైస్కూల్ నందు వ్యాస రచన పోటీలు ఈ నెల 17 న శుక్రవారం ఉదయం 10 గం. ల నుండి జీవకోన లోని విశ్వం స్కూల్ నందు వక్రుత్వ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఈ నెల 19 న ఆదివారం జరిగే సభలో తిరుపతి నగరం లోని ప్రభుత్వ ప్రయివేట్ విద్యా సంస్థల నందు ప్రథమ ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు అబ్దుల్ కలాం అవార్డు ను ఇచ్చి ప్రోత్సహించడం జరుగునని తెలిపారు. ఈ పోటీలల్లో పాల్గొనే విద్యార్థులు 9550227479, 9985723962 లను సంప్రదించవలెనని కోరారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- టీటీడీ జెఈవో సదా భార్గవి

- గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన



విశాలాంధ్ర -తిరుపతి : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, టీటీడీ పాఠశాలల విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయాలను సందర్శించి కొత్త విషయాలను నేర్చుకోవాలని టీటీడీ జెఈవో శ్రీమతి సదా భార్గవి కోరారు. కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతపై తిరుపతిలోని శ్వేత భవనంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఈవో మాట్లాడుతూ గ్రంథాలయాల్లో మనకు తెలియని కొత్త విషయాలను చాలా నేర్చుకోవచ్చని, ప్రతి ఒక్కరు గ్రంథాలయాలకు వెళ్లడాన్ని అలవాటుగా మార్చుకోవాలని కోరారు. టీటీడీ పాఠశాలల విద్యార్థులకు వారానికి ఒకరోజు లైబ్రరీ క్లాస్ ప్రారంభించాలని, ఇందులో ఒక గంట సేపు విద్యార్థులు గ్రంథాలయంలో గడిపేలా చూడాలని చెప్పారు. గ్రంథాలయంలో ఏదైనా ఒక అంశానికి సంబంధించి పుస్తకాలను ఎలా వెతకాలి అనే విషయాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. టీటీడీ ఆధ్వర్యంలోని శ్వేత భవనంలో గల కేంద్ర గ్రంథాలయంలో వేదాలు, పురాణాలు, సాహిత్యం, చిన్నపిల్లల కథల పుస్తకాలు, పోటీ పరీక్షల పుస్తకాలు తదితర ఆసక్తికరమైన అనేక పుస్తకాలు ఉన్నాయని, విద్యార్థులు తరచూ సందర్శించి జ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు.అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన ధార్మిక ప్రవచనకర్త డా.సి.అనంతలక్ష్మి ధార్మిక, వ్యక్తిత్వ వికాస విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముందుగా శ్వేత భవనం ప్రాంగణంలో గల సరస్వతి అమ్మవారి విగ్రహానికి జెఈవో పూజలు నిర్వహించారు. అనంతరం శ్వేత భవనంలో గల కేంద్ర గ్రంథాలయాన్ని పరిశీలించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ధార్మిక పుస్తక ప్రదర్శనను జెఈవో సందర్శించారు. అనంతరం విద్యార్థులకు ధార్మిక పుస్తకాల కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిపిఆర్ఓ శేషశైలేంద్ర, విద్యాశాఖాధికారి డా. ఎం. భాస్కర్‌రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.